بِسۡمِ اللہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly

BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 4

సంచిక 41

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

10 అక్టోబర్ 2019, 10 సఫర్ 1441, హి.ఖ, 10 ఇఖా 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قَدۡ خَلَتۡ مِنۡ قَبۡلِکُمۡ سُنَنٌ ۙ
فَسِیۡرُوۡا فِی الۡاَرۡضِ
فَانۡظُرُوۡا کَیۡفَ کَانَ
عَاقِبَۃُ الۡمُکَذِّبِیۡنَ ۝

“ నిశ్చయముగా మీ కంటే పూర్వము ఎన్నియెా సంప్రదాయములు ప్రవర్ధిల్లినవి. కనుక నిరాకరించిన వారికి పట్టిన దుర్గతిని చూచి తెలుసుకొనుటకు ప్రపంచమంత తిరిగి చూడుము.”

(ఆలే ఇమ్రాన్: 138)

ఇస్లాం యొక్క దేవుడు సర్వశక్తి వంతుడైన దేవుడు. అతని శక్తులపై ఆరోపణలు చేయు అధికారం ఎవరికో లేదు. అవతార పురుషులకు మహిమలను అనుగ్రహించడంలోని ఆంతర్యమేమనగా, మానవుని జ్ఞానేంద్రియాలు దేవున్ని పసిగట్టలేవు. అప్పుడు మానవుడు ఈ మహాద్భుతాలను చూసినప్పుడు ఒక్కసారైన ఇవి దేవుని వైపు నుండి అని అభిప్రాయపడును.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

**దేవుని శక్తులు, మహిమలు పరిమితమని భావించడం వివేకరహితం :**

దేవుని శక్తులు, మహిమలు పరిమితమని భావించడం వివేకరహిత మనబడును. అలాంటివారు తమ ఉనికిని గ్రహించకుండానే, అర్థం చేసుకుండానే దైవాంశములను గూర్చి తమ తమ అభిప్రాయాలను వ్యక్తపర్చు తుంటారు, కావున ఇలాంటి వారిని గూర్చియే ఈ విధముగా తెలుపడం జరిగింది.

تو کار زمیں را نکو ساختی    کہ با آسماں نیز پرداختی

కావున మానవుడు తన స్థాయిని మించి అధిక ప్రసంగం చేయ కూడదు. అనేక రోగాలకు, వ్యాధులకు తగిన కారణాలు, సంకేతాలు డాక్టర్‌కు అర్థం కాకపోయినందున ఈ కారణం వలన అతడు తన స్థాయిని మరిచి ప్రవర్తించవచ్చునా?. అలా ప్రవర్తించకూడదు. ఒక విధముగా చూసినచో భక్తుడు కేవలం سُبۡحٰنَکَ لَا عِلۡمَ لَنَا (البقرة:33) అని ప్రార్థన చేయువారితో కలిసి పోవలెను. చూడండి పెద్ద పెద్ద గ్రహాల వలే కనిపించే నక్షత్రాలను చూడండి, అవి ఆకాశంలో ఎలాంటి ఆధారం లేకుండా వ్రేలాడుతుంటాయి. అదే విధముగా ఆకాశం కూడ ఎలాంటి ఆధారం లేకుండానే కొన్ని వేల సంవత్సరాలుగా పైనే ఉంటుంది. చంద్రుడు ప్రతి రోజు కడిగినట్లుగా కనిపిస్తుంటాడు, సూర్యుడు ప్రతి రోజు ఉదయిస్తూ ఒక నిర్ణయిత కాంతి సమయం ప్రకారం ప్రయాణిస్తుంటాడు. మనం చేయునట్టి పనులలో తప్పకుండా పొరపాట్లు జరుగుతుంటాయి. కాని దేవుని కార్యములను చూడండి. ఈ సూర్యచంద్రులు ఒకే ధాటిపై నడుస్తూనే ఉంటాయి. సూర్యుడు నిర్ణయిత దిశలో సమయానుకూలముగా ఉదయిస్తాడు, దిశలను తెల్పుతాడు అనే విషయాన్ని ప్రతి రోజు పరిశీలించినచో అతడు అభిమానుడగును. మనపై ఎన్నో పరివర్తనలు చోటుచేసుకుంటాయి. కాని సూర్యుడిపై ఎలాంటి పరివర్తనపు స్థితి రాదు. ఒక రెండువేల రూపాలయల గడియారము ఒకవేళ 12కు బదులుగా 10 అని చూపినచో లేదా 10 కి బదులుగా 12 చూపినచో అది నిరుపయోగమైనదని, పనికిమాలినదని భావించెదరు. కాని దేవుడు తయారు చేసిన గడియారంలో మాత్రం ఏ ఒక్క క్షణంను కుడ తప్పును చూపదు. పైగా దానికి తాళం తిప్పాల్సిన పనిగాని, శుభ్రం చేయవలసిన అవసరం గాని ఉండదు. అలాంటి క్రియాశీలుడి శక్తిని అంచన వేయగలమా?. మన సామాగ్రి అయినటు వంటి దుస్తువులు, పాత్రలు మొ॥నవి మనం వాడుకోవడం వలన అవి మెల్లమెల్లగా కరిగిపోతుంటాయి. పిల్లలు యువకుల నుండి వృద్ధులుగా ఎదిగి మరణిస్తుంటారు. కాని నిన్న ఉదయించిన సూర్యుడు నేడు ఉదయించాడు. కొన్ని వేల సంవత్సరాలుగా ఈ విధముగానే ఉదయిస్తూనే ఉన్నాడు. కాని దానిపై ఎలాంటి కాల ప్రభావం గాని లేదా దాని స్థితిలోగాని ఎలాంటి మార్పులు జరుగలేదు. ఇలాంటి అంశాలను చూసినచో మానవుడు తప్పకుండా ఆశ్చర్యపోవును. ఒక కీటకముతో సమానమైన మానవుడు అత్యున్నత స్వభావ వంతుడైన దేవునిపై అతని శక్తులు పరిమితం అని దాడి చేయడం ఎంతటి దుశ్చర్యగును?.

**అవతార పురుషుల మహిల ఉద్దేశం:**

ఇస్లాం యొక్క దేవుడు సర్వశక్తి వంతుడైన దేవుడు. అతని శక్తులపై ఆరోపణలు చేయు అధికారం ఎవరికి లేదు. అవతార పురుషులకు మహిమలను అనుగ్రహించడంలోని ఆంతర్యమేమనగా, మానవుని జ్ఞానేంద్రియాలు దేవున్ని పసిగట్టలేవు. అప్పుడు మానవుడు ఈ మహాద్భుతాలను చూసినప్పుడు ఒక్కసారైన ఇవి దేవుని వైపు నుండి అని అభిప్రాయపడును. కాని ఒకవేళ అతడు తన జ్ఞానంతో దైవజ్ఞానపు పరిదిలోకి ప్రవేశించనిచో అతనికి ఉన్న రెండు మార్గాలు మూసుకోబడును. ఒకటి మహిమల ధ్వారము, రెండవది విజ్ఞాన ధ్వారము. ఫలితముగా ఆ అజ్ఞాన మానవుడు భూమండలపు పరిజ్ఞానము, క్రింది స్థాయి ఆలోచనలతో బహిర్గతము కాని మహిమల అతి సూక్ష్మ తాత్వికమును పరిశోధించు పనిలో పడిపోతాడు. అలా అతడు అద్భుతాలను వ్యతిరేకించే దిశవైపు అడుగులు వేస్తూ చివరికి ప్రవకృత్వ స్ఫూర్తినే తిరస్కరించు స్థాయికి చేరును. అంతేగాకుండా అనుమానములు, అపోహలను పెంచుకుంటూ పోవును. అవి అతని అనుమానాలను మిక్కిలి బలోపేతం చేస్తాయి. అప్పుడు వారు, ప్రవక్తలు కూడ మనలాంటి సాధరణ మానవులే, అన్నపాణియాలు సేవిస్తుంటారు, కాలకృత్యాలను తీర్చుకుంటారు, అలాంటప్పుడు వారికి మనకన్న ఎక్కువ శక్తులు ఎక్కడి నుండి వస్తాయి?.

**125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలానా ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(గత సంచిక తరువాత) వ్యాపారి తాను ప్రయాణంపై వెళుచున్నందున తిరుగు ప్రయాణంలో తీసుకొనుట కొరకు తమ పట్టణ న్యాయాధిపతి వద్ద కొంత కాలం కొరకు ఒక పెద్ద మొత్తాన్ని దాచి పెట్టుకొనెను. ప్రయాణం ముగించుకొని వచ్చిన పిదప తన ధనమును అడుగగా ఆ న్యాయాధిపతి ఎలాంటి ధనం లేదని తిరస్కరించెను. పైగా నేను ఎవరి ధనంను నా వద్ద జాగ్రత్తపర్చుకోలేదు, జాగ్రత్త పర్చుకోను అని తేల్చి చెప్పెను. ఎంత ధనం? ఎవరికిచ్చావు ? అని ఎదురు ప్రశ్నించెను. వ్యాపారి ఎన్నో సూచికలు తెల్పిన కూడ నేను ఎవరి ధనంను నావద్ద జాగ్రత్తపర్చుకోలేదు అని తిరస్కరించేవాడు. దాంతో వ్యాపారి ఆందోళన చెందసాగెను. చివరికి ఒక వ్యక్తి చక్రవర్తి ఫలాన రోజున తన దర్బారును ఏర్పాటు చేయును ఆ రోజు ప్రజలందరు చక్రవర్తితో తమ సమస్యలను చెప్పుకొనవచ్చును కావున మీరు కూడ వెళ్ళి మీ సమస్యను తెల్పుకోగలరని అతనికి సలహా ఇచ్చెను. అతను ఆ విధంగానే ఆచరించెను. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేనందున, ఆధారాలు లేకుండ న్యాయాధిపతిని దోషిగా నిర్ధారించలేరు కావున చక్రవర్తియే అతనికి ఒక సలహా ఇచ్చెను. ఫలాన రోజున నా రథ యాత్ర మరియు ఊరేగింపు కార్యక్రమాలు జరుగును. పట్టణంలో ప్రవేశించే సమయానికి నీవు న్యాయాధిపతి వద్ద నిలచి ఉండుము. ఎందుకనగా రోడ్లపై పెద్ద, పెద్ద అధికారులందరు స్వాగతించుటకు నిలుచుందురు. నేను నీ వద్దకు చేరుకోగానే నీతో నిర్మొహమాటంగా మాట్లడుదును. నీవు కూడ నాతో మిత్రుని వలే ప్రవర్తించుము. నేను చక్రవర్తినని భయపడకుము. ఏదో ఒక మార్గం లభించును. చాలా కాలం నుండి కనిపించడంలేదని నేను నిన్ను ప్రశ్నించెదను. అందుకు సమాధానంగా గత కొద్ది రోజులుగా నేను ప్రయాణంలో ఉన్నాను. ప్రయాణం నుండి రాగానే ఒక వ్యక్తి వద్ద దాచుకొనిన ధనవిషయంలో తగువు జరుగుచున్నది. సాధించుకునే ప్రయత్నంలో ఉన్నాను అని తెల్పుమనెను. అందకు ప్రతి సమాధానంగా నేను న్యాయాధిపతి ముందే ఈ తగువు విషయంలో నన్ను ఆశ్రయించకపోయావా? అని ప్రశ్నించెదనని చక్రవర్తి తెల్పి అందుకు నీవు ఒకవేళ ఇచట పరిష్కారం కానిచో నిన్నే ఆశ్రయించెదనని సమాధానం చెప్పుమని సూచించెను. ఆ విధంగా చక్రవర్తి వచ్చిన రోజు వ్యాపారి అలానే నడుచుకొనెను. ప్రశ్నలు, సమాధానాలు ముగిసినవి. న్యాయాధిపతి ఆరోజు చక్రవర్తి ఆహ్వానం కొరకు రోడ్డుపై నిలబడి వారి సంభాషణంతయు వినెను. చక్రవర్తి రథం ఎప్పుడైతే ముందుకు సాగినదో ఆ న్యాయాధిపతి వ్యాపారి వద్దకు వచ్చి ఒక రోజు మీరు నావద్దకు వచ్చిరి. ఏదో ధనం గూర్చి అడిగితిరి. నా జ్ఞాపకశక్తి మందగించినది. కొన్ని చిహ్నములు తెల్పుమనెను. వ్యాపారి ఇంతకు ముందు తెల్పిన చిహ్నములనే మరల తెల్పెను. ఆ న్యాయాధిపతి చక్రవర్తి యెక్క ప్రవర్తనను, నడవడికను గమనించినందున ఈ చిహ్నములను ముందే ఎందుకు తెల్పలేదనెను. పైగా ఆ ధనం నా వద్దనే యున్నది ఇప్పుడే తీసుకొచ్చి ఇచ్చెదననెను.

ఒక ప్రపంచ చక్రవర్తియే ఎవరికైతే మిక్కిలి శక్తి సామార్ధ్యములుండవో అతని స్నేహం మానవున్ని ఈ స్థాయినికి చేర్చినప్పుడు పెద్ద, పెద్ద వ్యక్తులే భయభ్రాంతులకు గురి అయినప్పుడు అల్లాహ్ సేహ్నాన్ని ఎవరైనా పొందినచో ప్రపంచం అతని పాదాల క్రిందికి రాకుండా ఏలా ఉండగలదు. కావున స్వఛ్ఛమైన ధర్మాన్ని పొంది మానవుడు ప్రపంఛము నంతయు జయించగలడు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ విషయాలు సహాబాలకు లభించెను. వారు ప్రపంచ పరంగా వీటిని సాధించుకొనలేదు. ప్రపంచమే వారికి లభించినది, అది కూడ ధర్మబద్ధంగా లభించింది. దీని కొరకు విశ్వాసం తప్పనిసరి. అల్లాహ్ అనుగ్రహమును ఆకర్శించు విశ్వాసం కావలెను. ఒక వ్యక్తికి సంపూర్ణ విశ్వాసం లభించిన తదుపరి అతను ఉన్నతమైన సుగుణాలను ఏలా వదులుకోగలడు. ఒక వేళ సుగుణాలన్నింటిని మానవుడు అలవర్చుకొని వాటిని అనుసరించినచో నీతి, నిజాయితి, సత్యము, దైవభీతి మరియు పవిత్రత అన్నియు అతనికి లభించును. దాని సత్ఫలితముగా విజ్ఞానం, వివేకం, నైపుణ్యం, మరియు శక్తి సామర్ధ్యములు అతనికి లభించును. తద్వారా వాటిని ఆఛరించువారగుదురు. దీని వలన ప్రపంచం కూడ లభించును. కావున విశ్వాసి ఆధ్యాత్మిక అనుబంధం కొరకు అన్నింటిని మించిన ప్రాధాన్యం ఇచ్చుటకు ప్రయత్నించవలెను. కేవలం నోటి ద్వారా అంగీకారం తెల్పువారిలా ఉండకూడదు. అల్లాహ్ పై అభిమానం నోటి ద్వారా కాకుండ హృదయం ద్వారా వ్యక్త పరచవలెను. ఇలా సాధ్యమైనప్పుడే మానవుడు అన్నింటిపై విజయం సాధించగలడు.

ఎప్పటివరకైతే మానవుడు ప్రావీణ్యతను సాధించడో అప్పటి వరకు బహుమానమును పొందలేడు. ధర్మమును అనుసరించుటలో కూడ ప్రావీణ్యతే లాభమును చేకూర్చును. దాని సాధన కొరకు ప్రయత్నించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పుచుండేవారు. నేడు ఎవరైతే నాతో పూర్తి అనుబంధమును కలిగియుందురో వారే నా నుండి లాభమును పొందెదరు. లేదా పూర్తిగా వ్యతిరేకించేవారు కూడ లాభం పొందెదరు. ఉదా॥ మౌల్వి సనా ఉల్లా అమృతసర్ మొ॥ వారు. వారికే లాభము చేకూరుతున్నది. ఇతర చిన్న, చిన్న మౌల్వీలను ఎవరు పలకరించడం లేదు. లేదా సంపూర్ణ విశ్వాసం కలిగిన వారే లాభం పొందుచున్నారు. నామ మాత్రపు అనుబంధం వారికి ప్రయోజనం చేకూర్చదు. ఒకవేళ మానవుడు దైవమార్గంలో నడిచినచో పూర్వీకులకు లభించిన ప్రయోజనమే అతనికి లభించును. ఈ కాలంలో కూడ ఇలా సాధ్యామగును. ఒక వేళ మానవుడు పూర్తి నిష్టతో ప్రయత్నించినచో ఇది సాధ్యమగును. అల్లాహ్‌కు ఎవరితో శత్రుత్వం లేదు. మనము పరిపూర్ణంగా అతని ముందు మోకరిల్లవలెను. అతని సన్నిధిలో మనము పడిపోయినచో అన్నియు వాటికవే లభ్యమగును. ఏ ప్రగతి మన అదృష్టంలో ఉండునో అవి మనకు తప్పక దానికదియే లభించును. సామెత ఉన్నట్లుగా నిప్పు వద్ద ఉన్నచో శరీర భాగములన్నియు వాటికవే వేడెక్కును. అలాంటప్పుడు ఒకవ్యక్తి అన్నింటిని విడనాడి దైవమార్గమును అనుసరించినప్పుడు దైవానుగ్రహము లభించక పోవడమనేది ఎలా సాధ్యమగును?.

కావున మనము అల్లాహ్ అనుగ్రహములను పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ పంపిన ధర్మవాస్తవమును గ్రహించవలెను. అలాహ్ ప్రేమను ఒక శారీరక భాగమువలే అంతర్గతం చేసుకొనవలెను. ఈ ఆంశమే మన ప్రవర్తనలను ఉన్నత శిఖరానికి చేర్చును. ప్రపంచ ప్రగతిని కూడ సాధించిన వారమగుదుము. అల్లాహ్ తాలా కాంతి నుండి కొంత భాగము పొందుటకు ప్రయత్నించినప్పుడే వాస్తవంగా అతని అనుగ్రహమును పొందగలము. ఏప్పుడైతే మనము ఒక పట్టుదలతో ఆ కాంతిని పొందుటకు ప్రయత్నించెదవో అప్పుడే అసత్యమనే అంధాకారములు వాటికవే మన నుండి దూరమగును. సోమరితనం, మోసం, దోపిడి, మరియు ఇతర చెడులు ఏవైతే ఉన్నాయో ఇతరుల హక్కును ఆక్రమించడం మొ॥ నవి అంధాకారములు. ఇవి కూడ అల్లాహ్ కాంతి వలన వాటికవే దూరమగును. మన సద్గుణములు ఉన్నత స్థాయిని చేరుకొనును. అంతే గాకా ప్రపంచపరంగా కూడ అభివృద్ధి సాధించెదము. ఈ సమాజంలో ఉంటు మనము మన సంతానాన్ని ప్రపంచ చెడుల నుండి కాపాడుకోదలచినచో ధర్మమును, ప్రవర్తనలను జోడిగా భావించుకోకూడదు. ప్రపంచ ప్రగతిని కూడ ధర్మానికి అనుసంధానం చేస్తూ వారిని అనగా వారి సంతానాన్ని ధర్మముతో అనుసంధానం చేయువలెను. అంతేగాక మనము కూడ అల్లాహ్‌తో వాస్తవమైన అనుబంధాన్ని ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ మనందరికి ఈ అవకాశం అనుగ్రహించుగాక!

**(ఆమీన్)**

# జుమా ప్రసంగము

గత జుమాలో నేను హ్రజత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి)ను గూర్చి ప్రస్తావించాను. వారి ప్రస్తావన పూర్తికానందున వారికి చెందిన అనేక విషయాలను, ఘటణలను గూర్చి నేడు కూడ ప్రస్తావించెదను. వారిని గూర్చిలో చరిత్ర పుటలలో ఇలా గలదు. అబ్దుల్లాహ్ బిన్ ఉబై ప్రోత్సహాంతో వారి మిత్రపక్షమైన బనూ ఖైనుఖహ్ తెగవారు ముసల్మానులతో యుద్ధం చేశారు. హ్రజత్ ఉబాదహ్ (రజి) కూడ అబ్దుల్లాహ్ బిన్ ఉబైవలే ఆ వర్గీయులకు మిత్ర పక్షకుడిగానే ఉండేవారు.

యూదులు ఇలాంటి దుశ్చార్యలకు పాల్పడినప్పటికి ముసల్మానులు మాత్రం తమ ప్రియతమ నాయకుడు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం సహనంను, ఒపికను ప్రదర్శించడం జరిగింది. తమ వైపు నుండి ఎలాంటి తప్పిదము జరుగకుండా తగు జాగ్రతలు తీసుకున్నారు. వాస్తవానికి యూదులు ఒప్పందం చేసుకున్న తరువాత ఆс హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అన్ని రకాల మేలు జరుగు చర్యలు తీసుకున్నారని హదీస్‌లలో కూడ గలదు.

ఆс హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే బనూ ఖైనుఖహ్ తెగవారి నాయకులను పిలిపించి మీరు చేసిన పని ఏమాత్రం బాగాలేదు, మీరు మీ దుశ్చర్యలను వీడుకోవడం ఎంతో మంచిది. దేవునికి భయపడుము అని హెచ్చరించిరి. అందుకు వారు తమ పొరపాటుకు చింతించకుండా, క్షమాపణలు అడుగకుండా, తమ పొరపాటును సరిదిద్దు కోకుండా ఎంతో గర్వముగా పొగరుబోతు తనంతో బదర్ యుద్ధంలో విజయం సాధించినంత మాత్రమున విజేయుడవని భావించకుము, మాతో యుద్ధం చేస్తే తెలుస్తుంది యుద్ధం అంటే ఎలా ఉంటుందో అని హెచ్చరిస్తూ అక్కడి నుండి వెళ్లిపోయిరి.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ్రజత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. నేను సుఫ్ఫా అనుచరులలో కొందరికి ఖుర్‌ఆన్ చదవడం నేర్పించాను. వ్రాయడం నేర్పించాను. వారిలో ఒకరు నాకు బహుమానంగా ఒక విల్లును బహుకరించిరి.

మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసినప్పుడు మీరు మాతో లేకుండిరి. మేము కష్టాలలో, సుఖాలలో దైవ మార్గములో ఖర్చు చేయుదుమని, మాకు నచ్చినను, నచ్చకున్నను తమరి ఆదేశాలను తూచ తప్పక పాటించెదమని, మంచిని ప్రోత్సహించెదము, చెడును అడ్డుకొందుము అని, అల్లాహ్ తాలాను గూర్చి సత్యము పలుకుదుమని ఈ క్రమములో ఎవరైన మమ్ము దూషించినను వారి దూషణలను పట్టించుకోమని, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినచో వారికి అన్ని విధాలుగా సహాయ సహకారములు అందించెదమని, మా ప్రాణాలు, మా భార్య పిల్లలను రక్షించుకున్నట్లు హుజూర్ (స)ను రక్షించుకొందుమనే నిబంధనలపై ప్రతిజ్ఞ చేశాము.

ఆс హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే హ్రరామ్ ఇంటికి ఎందుకు వెళ్ళేవారనగా వారి కుటుంబ సభ్యులతో ఒక బంధుత్వము గలదు. అంతేగాని వారు హుజూర్ (స) స్వంత కుటుంబ సభ్యులు కాదు. హ్రజత్ ఉమ్మే హ్రరామ్ హ్రజత్ మిల్‌హాన్ బిన్ ఖాలిద్ గారి కుమార్తే. బనూ నజ్జార్ తెగకు చెందినవారు. అనస్ (రజి) పిన తల్లి అవుతుంది.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 సెప్టెంబర్ 2019 ( 06 తబూక్ 1398 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత జుమాలో నేను హ్రజత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి)ను గూర్చి ప్రస్తావించాను. వారి ప్రస్తావన పూర్తికానందున వారికి చెందిన అనేక విషయాలను, ఘటణలను గూర్చి నేడు కూడ ప్రస్తావించెదను. వారిని గూర్చిలో చరిత్ర పుటలలో ఇలా గలదు. అబ్దుల్లాహ్ బిన్ ఉబై ప్రోత్సహాంతో వారి మిత్రపక్షమైన బనూ ఖైనుఖహ్ తెగవారు ముసల్మానులతో యుద్ధం చేశారు. హ్రజత్ ఉబాదహ్ (రజి) కూడ అబ్దుల్లాహ్ బిన్ ఉబైవలే ఆ వర్గీయు లకు మిత్ర పక్షకుడిగానే ఉండేవారు. కాని ఈ యుద్ధముల వలన వీరు ఆ వర్గీయుల నుండి బయటికి వచ్చిరి. వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఆ మిత్రపక్షమును విడిచి పెట్టారు. ఆ సమయంలో ఈ సూక్తి అవతరించినదని చరిత్రలో గలదు. يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوا الْيَهُوْدَ وَالنَّصٰرٰۤى اَوْلِيَآءَ بَعْضُهُمْ اَوْلِيَآءُ بَعْضٍ وَمَنْ يَّتَوَلَّهُمْ مِّنْكُمْ فَاِنَّهٗ مِنْهُمْ اِنَّ اللّٰهَ لَا يَهْدِى الْقَوْمَ الظّٰلِمِيْنَ (المائدہ:52) ఓ విశ్వాసులారా! యూదులను, క్రైస్తవులను మిత్రులుగా భావించకుము. పరస్పరం వారిరువురే మిత్రులు. మీలో ఎవరైన వారితో స్నేహం చేసినచో చివరికి వారి వలే మారిపోవుదురు. నిశ్చయముగా అల్లాహ్ తాలా దౌర్జన్యులకు సన్మార్గం చూపడు. (అల్ అసబా ఫ్ఫిత్తమీజ్ స్సహాబ లి ఇబ్నే హజర్ ఉస్కాలాని సంపుటి 3, పుట 506, ఉబాదహ్ బిన్త్ సామత్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

ఇక్కడ తెలుపవలసిన మరొక విషయమేమనగా, యూదులతోగాని, క్రైస్తవులతో గాని ప్రయోజనం చేకూరు అంశాలను గూర్చి చర్చింకూడదని పై సూక్తి భావం కాదు. వారితో స్నేహంచేయకూడదు అనే పదానికి అర్థమేమనగా, యుద్ధ సమయాలలో మీరు ఏ ఏ తెగలకు చెందిన యూదులతో, క్రైస్తవులతో యుద్ధం చేయుదురో వారితో మీరు యుద్ధ సమయంలో స్నేహపూర్వకముగా ఉండరాదు. ఈ విషయమునే అల్లాహ్ తాలా మరొక చోట పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. " మీతో యుద్ధం చేయనివారితో, మిమ్ము మీ గృహాలలో నుండి వెడలగొట్టని వారితో , వారు అవిశ్వాసులైనను, యూదులైనను, క్రైస్తవులైనను వారికి మంచి చేయుటలో, వారితో న్యాయబద్ధముగా వ్యవహారించుటలో అల్లాహ్ మిమ్ములను అడ్డకోవడం లేదు.''
لَا يَنْهٰىكُمُ اللّٰهُ عَنِ الَّذِيْنَ لَمْ يُقَاتِلُوْكُمْ فِى الدِّيْنِ
وَلَمْ يُخْرِجُوْكُمْ مِّنْ دِيَارِكُمْ اَنْ تَبَرُّوْهُمْ وَتُقْسِطُوْۤا اِلَيْهِمْ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُقْسِطِيْنَ
(అల్ ముమ్‌తహ్‌నా: 9) అనగా ధర్మమును గూర్చి మీతో యుద్ధము చేయని వారితో గాని, స్వస్థలము నుండి మిమ్ములను వెడల గొట్టని వారితో గాని అల్లాహ్ మిమ్ములను (స్నేహం చేయకూడదని) ఆపడం లేదు.వారితో మంచిగా మెలుగుచు, న్యాయసమ్మతమైన విధముగా వ్యవహరించుడు. నిశ్చయముగా అల్లాహ్ న్యాయము చేయువారిని ప్రేమించును.

ఇక్కడ ఎంతో స్పష్టముగా వివరించడం జరిగింది. బలహీనత, భయం, పిరికి తనం వంటి వాటి వలన ముస్లిమేతరులతో స్నేహం చేయక పోవడం అని మొదటి సూక్తిలో తెలుపడం జరిగింది. ఇక్కడ ఉద్దేశమే మనగా, మీకు అల్లాహ్‌తాలాపైనే పూర్తి నమ్మకం ఉండాలి. మీ విశ్వాస స్థితులను మెరుగు పరుచుకున్నప్పుడే అల్లాహ్ తాలా మీకు సహాయము నందించును. కాని మనం నేడు చూస్తున్నది ఇందుకు భిన్నముగా గలదు. దురదృష్టవశాత్తు ముస్లిం దేశాల ప్రభుత్వాలు సహాయం కొరకు ఈ ముస్లిమేతర దేశాల ఒడిలోనే పడిపోవుచున్నాయి. ఆయా దేశాలను చూసి భయపడుచున్నవి. ఇతరులను సహాయం ఆర్జించడం వలన ఒక ముసల్మాను దేశం మరొక ముసల్మాను దేశానికి శత్రువుగా మారుతుంది. ఈ ముస్లిమేతరులే అవకాశం దొరికినప్పుడు ఇస్లాం వేళ్లను కత్తించుటకు ప్రయత్నిస్తుంటారు. మొత్తానికి ఈ ముస్లిం దేశాలకు వివేకాన్ని ప్రసాదించాలని అల్లాహ్ తాలాతో దుఆ చేయుచున్నాను. మొత్తానికి బనూ ఖైనుఖహ్ యుద్ధం ప్రారంభించగా ఆ తెగవారిని చుట్టు ముట్టడం జరిగిందని ప్రస్తావించుచున్నాను. యుద్ధం జరిగింది. వారికి పరాజయం కల్గింది. వివిధ

చరిత్ర గ్రంథాలను అధ్యాయణం చేసిన తరువాత ఈ యుద్ధమును గూర్చి సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఈ విధముగా పేర్కొన్నారు. ఈ యుద్ధములో బనూ ఖైన్‌ఖహ్ పరాజయం చెందిన తరువాత వారిని బహిష్కరించడం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. బదర్ యుద్ధం ముగిసిన తరువాత అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో ముసల్మానులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి, సరైన ఆయుధాలు లేన్నప్పటికి యుద్ధనైపుణ్యం గల ఖురైష్‌ల సైన్యంపై విజయాన్ని సాధించి, మక్కాకు చెందిన పెద్ద పెద్ద నాయకులను మట్టిలో కరిపించినందున మదీనాలో ఉన్నటువంటి యూదులలో దాగియున్న ఈర్ష్య ఒక్కసారిగా పెల్లుబీకింది. వారు కావాలనే ముసల్మానులను బహిరంగముగానే వేధించడం ప్రారంభించారు. సమావేశాలలో అందరి ముందే ఖురైష్‌లను ఓడించడంలో గొప్పతనం ఏముంది?. మాతో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం ) యుద్ధం చేసినచో యుద్ధం ఎలా చేస్తారో మేము చూపిస్తాము అని ప్రగల్భాలు పలకడం ప్రారంభించారు. చివరికి ఒక సమావేశంలో వారు స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతోనే ఇలాంటి దురుసు పదాలను ఉచ్చరించడం జరిగింది. ఈ విషయమే ఒక కథనములో ఈ విధముగా వచ్చినది. బదర్ యుద్ధం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత మదీనాలో ఉన్నటువంటి యూదులందరిని ప్రోగు చేసి వారికి నచ్చుజెప్పసాగిరి. తమ ప్రవక్తృత్వమును గూర్చి తెలుపుచూ వారిని ఇస్లాం వైపు ఆహ్వానించడం జరిగింది. హుజూర్ (స) గారి శాంతి యుత సందేశం, సానుభూతితో నిండిన ప్రసంగానికి యూదులకు చెందిన నాయకులు ఈ విధముగా సమాధానమివ్వడం జరిగింది. ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) బహుశా మీరు కొంత మంది ఖురైష్‌లను హతమార్చి గొప్పవాడివని భావిస్తున్నావు. వారికి యుద్ధంను అవగాహన లేకుండెను. ఒకవేళ మీరు మాతో యుద్ధం చేసినచో యుద్ధం చేయు వారు ఇలా ఉంటారని అర్థమవుతుంది. యూదులు ఇలా కేవలం సాధారణ హెచ్చరికలతో ఉరుకోకుండా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చ వలెననే కుట్రలు కూడ పన్నుచుండిరి అని హదీస్‌లలో పేర్కొనడం జరిగింది. ఎందుకనగా ఆ రోజులలో తల్హా బిన్ బరాఅ అను ఒక స్వచ్ఛమైన అనుచరుడు మరణిస్తూ ఈ విధముగా ఆదేశించెను. ఒకవేళ నేను రాత్రి వేళ మరణించినచో జనాజ నమాజ్ కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పిలవకండి. ఎందుకనగా నా వలన హుజూర్ (స)కు యూదులు ఏమైన హాని తలపెట్టవచ్చును. అనగా హుజూర్ (స) రాత్రివేళ జనాజ నమాజ్ సల్పుటకు వచ్చినచో యూదులు అవకాశముగా తీసుకొని ఏదేని హాని తలపెట్టవచ్చును. మొత్తానికి బదర్ యుద్ధం తరువాత యూదులు బహిరంగముగానే తిరుగబాటు కార్యకపాలు ప్రారంభించారు. మదీనాలో ఉన్నటువంటి యూదులలో బనూ ఖైన్‌ఖా వారే ఎక్కువ ధైర్యవంతులు, సాహసవంతులు కావున అందరి కన్న ముందుర వారి నుండే తిరుగుబాటు ప్రారంభమైనది. చరిత్ర కారులు కూడ ఈ విషయాన్ని ఈ విధముగా లిఖించారు. మదీనాలోని యూదులలో అందరి కన్న ముందు బనూ ఖైన్‌ఖ వారే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసుకున్న ఒప్పందమునకు వ్యతిరేకించారు. బదర్ యుద్ధం తరువాత వారు చాలా ఎక్కువగా అల్లరులకు పాల్పడడం ప్రారంభించారు. అనేక సార్లు అసూయను, ఈర్ష్యను వెల్లగక్కడం కూడ జరిగింది. చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవడం జరిగింది.

యూదులు ఇలాంటి దుశ్చార్యలకు పాల్పడినప్పటికి ముసల్మానులు మాత్రం తమ ప్రియతమ నాయకుడు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం సహనంను, ఓపికను ప్రదర్శించడం జరిగింది. తమ వైపు నుండి ఎలాంటి తప్పిదము జరుగకుండా తగు జాగ్రతలు తీసుకున్నారు. వాస్తవానికి యూదులు ఒప్పందం చేసుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అన్ని రకాల మేలు జరుగు చర్యలు తీసుకున్నారని హదీస్‌లలో కూడ గలదు. ఈ క్రమంలోనే ఒక ముసల్మాను మరియు మరొక యూదుని మధ్య ఏదో కారణం చేత గొడవ జరిగింది. ఆ యూదుడు వెంటనే ప్రవక్తలందరిపై మూసాకు ప్రాధాన్యత గలదని వాదించ సాగెను. అందుకు ఆ అనుచరునికి చాలా కోపం వచ్చింది. ఫలితముగా ఆ అనుచరుడు ఆ యూదుడిని మందలించినట్టు కొన్ని పదాలను ఉచ్చరించి, ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంగారే ప్రవక్తలందరిపై నాయకులు అని వాదించిరి. ఈ విషయం గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియగా వారు చాలా అయిష్టతను ప్రదర్శిస్తూ దేవుని ప్రవక్తల మధ్య తారతమ్యాలు ఏర్పాటు చేయు అధికారం మీకు ఎవరిచ్చారు అని ఆ అనుచరుడిని మందలించిరి. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ మూసా (అ) గారి ఒక ప్రాధాన్యతను వివరించి ఆ యూదున్ని సంతోషపెట్టిరి. ఇంతటి ప్రేమా, ఆప్యాత, అనురాగాలతో కూడిన వ్యవహారమును వ్యవహరించినప్పటికి యూదులు మాత్రం తమ ఈర్ష్య, అసూయలలో వృద్ధి చెందుతూనే పోయారు. చివరికి యూదుల వలనే యుద్ధం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. వారి మనస్సులో, మేథస్సులో ఉన్నటువంటి శత్రుత్వము వారిలో దాగి ఉండలేక పోయింది. అది బయటికి పెల్లుబీకి వచ్చినది. అందుకు నిదర్శనం ఈ ఘటణయే. ఒక ముసల్మాను మహిళ వీధిలో ఉన్నటువంటి ఒక యూదుని దుకాణంలో సరుకులు కొనుగోలు చేయుటకు వెళ్ళినది. అక్కడ ఉన్నటు వంటి కొందరు యూదులు ఆ మహిళను చాలా అవమానకరంగా ఏడ్పించడం ప్రారంభించ సాగిరి. స్వయముగా దుకాణ యజమాని ఆ మహిళ వస్త్రపు అంచును ఆ మహిళకు తెలియకుండానే ఏదో ఒక ఉక్కుకు తగిలించినాడు. దుకాణంలో తగిలించడానికి వాడే ఉపకరణాలలతో ఒక దానికి తగిలించాడు. ఫలితముగా ఆ మహిళ అక్కడ ఉన్నటువంటి దుష్టుల నుండి తనను తాను కాపాడుకోవడం కోసం ఆ దుకాణం నుండి ఇంటికి రావడం కొరకు వెనుదిరిగెను. ఫలితముగా ఆమే వస్త్రము ఊడిపోయి నగ్నముగా మిగిలిపోయెను. ఆమేను వివస్త్రముగా చూసిన ఆ యూద దుకాణ దారుడు మరియు అతని మిత్రులు గట్టిగా నవ్వారు. ఆ ముస్లిం మహిళ సిగ్గుతో ఒక్కసారి గట్టిగా అరిచి సహాయంను అర్థించెను. అనుకోకుండా ఒక ముసల్మానుడు అటువైపు వెళ్ళుచుండగా ఆ మహిళ అరుపులు విని ఆమేకు సహాయం అందించుటకు వెళ్ళగా అక్కడ గొడవ జరిగింది. ఆ గొడవలో ఆ దుకాణ దారుడు హతమార్చబడెను. అందుకు ప్రతికారంగా నలువైపుల నుండి ఆ ముసల్మానుడిపై కూడ ఖడ్గ దాడులు జరిగాయి. వారి దాడికి తట్టుకోలేక ఆ ముసల్మానుడు అక్కడే ప్రాణాలు విడిచాడు. అనగ అక్కడే వీరమరణం పొందెను. ముసల్మానులకు ఈ విషయం తెలియగానే వారి జాతీయభావాలు కూడ ఉప్పొంగాయి. ఆ ముసల్మానుల కన్నులలో నుండి రక్తం కారసాగెను. మరోవైపు యుద్ధం చేయుటకు అవకాశం కోసం ఎదురుచూస్తున్న యూదులు అందరు ఒకేచోట యుద్ధానికి ఏకమయ్యారు. అలా ఒక కూటమిగా ఏర్పడ్డారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే బనూ ఖైనుఖహ్ తెగవారి నాయకులను పిలిపించి మీరు చేసిన పని ఏమాత్రం బాగాలేదు, మీరు మీ దుశ్చర్యలను వీడుకోవడం ఎంతో మంచిది. దేవునికి భయపడుము అని హెచ్చరించిరి. అందుకు వారు తమ పొరపాటుకు చింతించకుండా, క్షమాపణలు అడుగకుండా, తమ పొరపాటును సరిదిద్దు కోకుండా ఎంతో గర్వముగా పొగరుబోతు తనంతో బదర్ యుద్ధంలో విజయం సాధించినంత మాత్రమున విజేయుడవని భావించకుము, మాతో యుద్ధం చేస్తే తెలుస్తుంది యుద్ధం అంటే ఎలా ఉంటుందో అని హెచ్చరిస్తూ అక్కడి నుండి వెళ్లిపోయిరి. చెప్పిన మాట వినకపోవడంతో చేసేది ఏమిలేక బనూ ఖైనుఖ వారికి గుణపాఠం నేర్పుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను తీసుకొని బనూ ఖైనుఖ కోటలను చుట్టు ముట్టడం కోసం బయలుదేరినారు. ఈ ఘటణపై వారు ఆవేధన చెందుటకు వారికిదే చివరి అవకాశం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను తీసుకొని యూదుల కోటలను ముట్టడించుటకు వెళ్ళినప్పుడు యూదులు తమ తప్పిదాలను సరిదిద్దు కుంటామని సమాధానమివ్వకుండా ఏకముగా ముసల్మానులను ఎదురించుటకు సిద్ధమవుచుండిరి. మొత్తానికి ఇరువైపుల యుద్ధం ప్రకటించడం జరిగింది. ముసల్మానులు, యూదులు తమ తమ శక్తి సామార్థ్యలతో పోరాడుటకై ఎదురెదురు నిలబడినారు. ఆ కాలంలో యుద్ధం చేయు విధానాలలో ఒక విధానం మొదటి పక్షం వారు తమ కోటలోనే ఉండి, కోట ద్వారాలను మూసివేసేవారు, రెండవ పక్షం వారు ఆ కోటలను ముట్టడించి అక్కడే ఉండేవారు. దాడి చేయువారు కోటలను ముట్టడించి కూర్చునేవారు. కొద్ది కొద్ది సమయానికి అక్కడక్కడ చెదురు ముదురు దాడులు జరుగేవి. ఇలాంటి యుద్ధంలో కొన్ని సార్లు కోటలను ముట్టడించిన వారికి కోటలపై విజయం దక్కనిచో వారు చాలా ఎదురు చూడకుండా, నీరిక్షణ చేయకుండా తమ ముట్టడిని, కట్టడిని ఎత్తివేసేవారు. వారి ముట్టడం అంతటితో ముగిసిపోయేది. కోటలో ఉన్నవారి విజయముగా ఆ చర్యను భావించేవారు. మరొక విధానం ఏమిటనగా కోటలో బంధిలైనవారు వారికి ఎదుర్కొనే సామార్థ్యం లేక కోట ద్వారాములు తెరిచి విజేయులకు తమను తామే అప్పగించుకునేవారు. బనూ ఖైనఖ వారు కూడ ఈ సందర్భములో ఈ విధానాన్నే అనుసరించారు. వారు తమను తాము కోటలో బంధీలు చేసుకొని కోట ద్వారములు మూసివేసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూఖైనఖ వారి కోటలను ముట్టడించిరి, కోట చుట్టు ప్రక్కల కట్టడి కూడ చేసిరి. ఇలా 15 రోజుల వరకు ఈ కట్టడి కొనసాగింది. ఈ సమయంలో బనూ ఖైన్‌ఖ వారి గర్వం, బలం అన్ని అణిగిపోయినందున వారు వారి సంపద మాత్రమే ముసల్మానులకు చెల్లునని, యూదుల ప్రాణాలపై వారికి ఎలాంటి హక్కులు ఉ

ండవనే ఒక నిబంధనతో కోట ద్వారములు తెరిచిరి. వారిని నిబంధనను ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమోదించిరి. వాస్తవానికి మూసా (అ) ధర్మశాసనము ప్రకారం వీరందరు హతమార్చబడుటకు అర్హులు. ఇలాంటి పరిస్థితులలో ఇలాంటి వారిని హతమార్చవలెనని మూసా (అ) ధర్మ శాసనము తెల్పుతుంది. నిబంధనల ప్రకారం వారిపై మూసా (అ) ధర్మ శాసనమే అమలు జరుపాలి. కాని వారిది ఇది మొదటి తప్పు కాబట్టి దయా, కరుణా ప్రపూర్ణ స్వభావం గల ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మొదటి తప్పిదానికే వారి చివరి తప్పిదానికి విధించవలసిన శిక్షను విధించుటకు సుముఖముగా లేకుండిరి. వారిది మొదటి తప్పిదమే అయినప్పటికి ఇలాంటి మోసగాళ్ళను, ద్రోహులను మదీనాలోనే ఉండనీవడం అనగా ఒక విషపూరిత పామును ప్రక్కనే పెట్టుకొని దానిని పెంచడంను పోలి ఉండును. అనగా జోలిలో పామును వేసుకొని తిరగడం అని అర్థం. ఔస్ మరియు ఖజ్రజ్ అనే దాంబిక యూదుల తెగలు మొదటి నుండి మదీనాలోనే ఉన్నవి. పైగా అరబ్ దేశపు ఇతర ప్రాంతాల వ్యతిరేకత కూడ ముసల్మానులను శ్వాస తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి పరిస్థితులలో ఆం హ(జత్ సల్లల్లహు అలైహి వసల్లం బనూ ఖైన్‌ఖ వారిని మదీనా నుండి వెలివేయాలనే నిర్ణయం తప్ప మరొక నిర్ణయం తీసుకోవడం సబబు కాకుండెను. వారి దుష్కర్యలను దృష్టిలో ఉంచుకున్నచో ఆ కాలానికి అనుగుణముగా చూసినచో ఈ శిక్ష చాలా చిన్నది. వాస్తవానికి ఈ శిక్షలో తమను తాము రక్షించుకోవడమే ఆంతర్యము. మదీనాలో ఉన్నటువంటి ప్రజలకు మరియు ముసల్మానులకు రక్షణ కల్పించడమే ఈ శిక్ష యొక్క ముఖ్యోద్దేశం. హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారి ప్రకారం అరబ్ జాతిలోని సంచార జాతికి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతం వెళ్ళడం అంత పెద్ద కష్టమైన పనేమి కాదు. వారు సంచారం చేస్తూనే ఉంటారు. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలసలు వెళ్ళుతూనే ఉంటారు. ప్రత్యేకించి ఏదేని తెగవారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేనిచో, అనగా భూములు, తోటలు వంటి స్థిరాస్థులు లేనిచో వారు వలసలు వెళ్ళుతుంటారు. అదే విధముగా బనూ ఖైన్‌ఖ వారికి కూడ ఎలాంటి స్థిరాస్థులు లేకుండెను. అందుకే ఈ తెగవారు ఒక ప్రాంతాన్ని వీడి మరొక ప్రాంతంలో ఎంతో సులువుగా స్థావరాలను ఏర్పాటు చేసుకుంటారు. ఈ కారణం వలనే బనూ ఖైన్‌ఖ వారు ఎంతో ప్రశాంతముగా మదీనాను వీడి సిరియావైపు వలస వెళ్ళిరి. వారు వెళ్ళునప్పుడు వారిని కనిపెట్టుకొని ఉండుటకు, వారి ప్రయాణానికి సంబంధించిన అంశాలను పర్యవేక్షించుటకు ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో హ(జత్ ఉబాదహ్ బిన్ సామత్‌కు బాధ్యతలు అప్పగించిరి. గతంలో ఈ అనుచరుడు కూడ వారి మిత్రపక్షకుడే. ఈ క్రమంలోనే హ(జత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) బనూ ఖైన్‌ఖ తో పాటు కొంత దూరం వరకు వెళ్ళిరి. వారిని జాగ్రతగా మదీనా దాటించిన తరువాత ఈ అనుచరుడు వెనుదిరిగి వచ్చిరి. యుద్ధ సంపదగా ముసల్మానులకు వారి ఆయుధాలు, మరియు వారి వృత్తికి సంబంధించిన పనిముట్లు మాత్రమే లభించినవి. అంతకు మించి ముసల్మానులకు ఎలాంటి ఆధాయ వనరులు యుద్ధ సామాగ్రిగా లభించలేదు. (సీరత్ ఖాతమున్న బీయ్యీన్ పుట 458-460)

అదే విధముగా సీరత్ హల్బియాలో కూడ ఈ ఘటనను గూర్చి వివరణ గలదు. అందులో ఈ విధముగా గలదు. ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యూదులను మదీనా నుండి శాశ్వితముగా వెల్లగొట్టమని ఆదేశించిరి. వారిని వెళ్ళగొట్టు బాధ్యతను హుజూర్ (స) హ(జత్ ఉబాదహ్ బిన్ సామత్(రజి)కు అప్పగించిరి. యూదులు మదీనా నుండి వెళ్ళిపోవుటకు కేవలం మూడు రోజుల అనుమతి మాత్రమే నిచ్చిరి. కావున యూదులు మూడవ రోజునే మదీనాను విడిచి వెళ్ళిపోయిరి. అంతకు ముందు యూదులు హ(జత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి)ను వారికి ఇచ్చిన మూడు రోజుల గడువును పెంచమని కోరిరి. కాని హ(జత్ ఉబాదహ్ (రజి) మీకు ఒక్క నిమిషం కూడ అధికముగా అవకాశం ఇవ్వబడదని గడువును పెంచుటకు నిరాకరించిరి. ఆ తరువాత హ(జత్ ఉబాదహ్ (రజి) స్వయముగా యూదులను మదీనా నుండి వెళ్ళగొట్టిరి. వారందరు సిరియాలోని ఒక మైదానంలో నివాసం ఏర్పర్చుకొన్నారు. (సీరత్ హల్బియా, సంపుటి 2, బాబ్ ఘజ్వా బనూ ఖైన్‌ఖ పుట 287, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హ(జత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) ఉల్లేఖించిన అనేక హదీస్‌లు గలవు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నారు. అందుకే ముహాజిర్లలోని ఏ అనుచరుడైన ఆం హుజూర్ (స) సన్నిధికి చేరుకున్నచో వారిని ఖుర్‌ఆన్ నేర్పించుటకు మా వద్దకు పంపేవారు. వారిని తీసుకెళ్ళి వారికి ఖుర్‌ఆన్ నేర్పించండి అని ఆదేశించేవారు. మరల వారిట్లనిరి. ఒక సారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరుడిని మా వద్దకు పంపిరి. ఆ అనుచరుడు మా ఇంట్లోనే ఉండేవాడు. అవ్యక్తికి మేమే మా కుటుంబ సభ్యులతో కలసి భోజనం ఏర్పాటు చేసేవారము. ఆపై అతనికి ఖుర్‌ఆన్ నేర్పించేవారు. కొన్ని రోజుల తరువాత అతడు ఇంటికి తిరిగి వెళ్ళుతూ ఇంట్లో ఉన్నందుకు, సేవలు చేసినందుకు , ఖుర్‌ఆన్ నేర్పించినందుకు నాపై కూడ కొంత బాధ్యత ఉన్నది కదా? అని ఆలోచించెను. అందుకని ఆ వ్యక్తి నాకు ఒక విల్లును బహుకరించెను. బాణాలు వేయడానికి విల్లును బహుకరించాడు. ఆ విల్లు ఎంత అద్భుతమైనదనగా మంచి కర్రతో చేయడం జరిగింది. ఆపై ఆ విల్లును ఎంత వంచినను విరగలేదు. ఇలాంటి విల్లును నేను గతంలో ఎన్నడు చూడలేదు. మరల ఇట్లనిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఆ విల్లును గూర్చి ఇలా విన్నవించితిని. ఓ రసూలుల్లాహ్! అతడు నాకు ఒక విల్లును బహుకరించెను. ఈ బహుమానంను గూర్చి మీ అభిప్రాయం ఏమిటి?. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ భుజాల మధ్యలో ఒక నిప్పురవ్వను నీవు మోస్తున్నావు అని సమాధా నమిచ్చిరి. ఎందుకనగా నీవు ఖుర్‌ఆన్ నేర్పించినందుకు నీకు ఈ బహుమానం ఇవ్వడం జరిగింది. ఈ విధముగా నీవు ఒక నిప్పు రవ్వను తీసుకున్నావు. అది నీ భుజాల మధ్యలో వ్రేలాడుతుంది. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 7, పుట 563)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ(జత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. నేను సుఫ్ఫా అనుచరులలో కొందరికి ఖుర్‌ఆన్ చదవడం నేర్పించాను. వ్రాయడం నేర్పించాను. వారిలో ఒకరు నాకు బహుమానంగా ఒక విల్లును బహుకరించిరి. అందుకు నేను ఇది సంపదలో లెక్కింపబడదు, బంగారం వెండి కాదు, డబ్బు అంతకన్న కాదు. కావున నేను దీనిని దైవ మార్గములో యుద్ధం చేయుటకు ఉపయోగించెదను అని ఆలోచించసాగితిని. ఇదొక విల్లే కదా! నాకు యుద్ధం చేయుటకు పనికి వచ్చును. ఒకవేళ ఎప్పుడైన యుద్ధం జరిగినచో బాణాలు వేయుటకు ఈ విల్లు పనికి వస్తుంది. మొత్తానికి ఈ విషయమును గూర్చి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విన్నవించుకోగా, హుజూర్ (స) ఒకవేళ నీవు నిప్పుతో కూడిన హారంను నీ మెడలో మోయాలని భావించుకున్నచో ఆ బహుమానంను స్వీకరించుము అని సమాధానమిచ్చిరి. (సునన్ ఇబ్నే మాజా కితాబు త్తిజారత్, బాబ్ అల్ అజర్ అలా తాలిముల్ ఖుర్‌ఆన్ హదీస్ 2157).

అనగా ఒకవేళ నీవు నీ మెడలో నిప్పుతో సిద్దముచేసిన హారమును మోయదలిచినచో ఆ బహుమానమును స్వీకరించుమనిరి. పై రెండు కథనాలు ఇంచు మించు ఒకే విధముగా గలవు. వేరు వేరు అధ్యాయాలలో పేర్కొనడం జరిగింది. విశ్లేషకులు ఈ హదీస్‌లను గూర్చి ఈ విధముగా తెల్పిరి. ఖుర్‌ఆన్ నేర్పించినందుకే ప్రతిఫలంగా ఈ విల్లు బహుకరించ బడింది. కావున హుజూర్ (స) ఈ విషయముపై అయిష్టతను వ్యక్తపర్చిరి. కావున ఖుర్‌ఆన్ నేర్పించి నెలవారి సంపధాన సంపాధించుకొను వారి కొరకు ఇందులో ఒక గుణపాఠం గలదు.

హ(జత్ రాషిద్ బిన్ హుబైష్ ఇలా ఉల్లేఖించిరి. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ(జత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) అనారోగ్యముతో ఉన్నందున వారిని పరామర్శించుటకు వెళ్ళిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రశ్నించిరి. నా సమాజంలో అమరులు ఎవరో మీకు తెలుసా?. అందుకు అనుచరులు ఒకరి ముఖాలు మరొకరు చూసుకోసాగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం హ(జత్ ఉబాదహ్ (రజి) పరామర్శించుటకు వెళ్ళిరి. అక్కడ అనుచరులను నా సమాజంలో అమరులుగా ఎవరు కీర్తింపబడుదురో మీకు తెలుసా? అని ప్రశ్నించిరి. అందుకు అనుచరులు ఒకరి ముఖాలు మరొకరు చూసుకొన సాగిరి. హ(జత్ ఉబాదహ్ (రజి) నన్ను ఎవరైన లేపి కూర్చొబెట్టండి అనిరి. అందుకు అనుచరులు వారిని కూర్చొబెట్టిరి. అప్పుడు హ(జత్ ఉబాదహ్ (రజి) ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అమరులెవరు? అని ప్రశ్నించారు, అందుకు సమాధానమేమనగా, ఎవరైతే ధైర్య సహాసాలతో, నిలకడగా, పుణ్య సంకల్పముతో దైవ మార్గములో పోరాడి మరణించెదరో వారే అమరులు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

వసల్లం ఇట్లనిరి. ఒకవేళ ఇలాగైనచో నా సమాజంలో అమరుల సంఖ్య చాలా తక్కువగా ఉండును. మరల హుజూర్ (స) ఇట్లనిరి. అల్లాహ్ మార్గంలో హతమార్చబడడం అమరత్వం, గత్తర వ్యాధి వలన మరణించడం కూడ అమరత్వం. అనగా అంటువ్యాధులు సోకడం వలన ఒక విశ్వాసి మరణించినచో అతడు విశ్వాసుడైనందున అతడు కూడ అమరుడగును. అదే విధముగా నీటిలో మునిగి మరణించడం కూడ అమరత్వమే అనబడును. కడుపులో ఉన్న జబ్బుల వలన మరణించడం కూడ అమరత్వమే అవుతుంది. అదే విధముగా పురుడు పోసుకున్న తరువాత వెంటనే మరణించిన మహిళ కూడ అమరురాలే. ఆమెను ఆమే సంతానం స్వర్గానికి తీసుకవెళ్ళుతుంది. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 492)

అనగా పురుడు పోసుకున్న తరువాత రక్త స్రావం వలన ఆ మహిళ మరణించినచో లేక పురుడు పోసుకున్న 40 రోజుల లోపు ఆ మహిళ బలహీనతతో మరణించినచో ఆ మహిళను ఆమే సంతానం స్వర్గానికి తీసుకవెళుతుంది. అనగా ఆమే స్వర్గమునకు వెళ్ళుటకు ఆ సంతానం కారణమగును.

ఇప్పుడు ప్రస్తావించబడిన కథనానికి ఇంచుమించు కలిసినట్టి మరొక కథనము సహి బుఖారిలో గలదు. హజ్రత్ అబూ హురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులు 5 కోవలకు చెందినవారని తెల్పిరి. అంటువ్యాధులకు బలైనవారు, కడుపు జబ్బులతో మరణించినవారు, నీటిలో మునిగి మరణించినవారు, దేని క్రిందైన పడి మరణించినవారు, దైవ మార్గములో పోరాడుతూ మరణించిన వారు. (సహి బుఖారి కితాబుల్ జిహాద్, హదీస్ 2829)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ప్లేగ్‌వ్యాధిని ఒక సంకేతముగా బహిర్గతపర్చడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించువారిపై, వారి జమాఅత్‌లో స్వచ్ఛతతో చేరిన వారిపై ఈ ప్లేగ్ వ్యాధి ఎలాంటి ప్రభావంను చూపదని కూడ సంకేతము నివ్వడం జరిగింది. కావున ఇక్కడ దాని ప్రభావం దృశ్యం మరొక విధముగా కనిపిస్తుంది. కాని సాధారణ రోజులలో అంటువ్యాధులు సోకినప్పుడు ఒక సంపూర్ణ విశ్వాసి అయా వ్యాధులకు గురై మరణించినచో అతడు అమరుడగును.

ఇస్మాయిల్ బిన్ ఉబైద్ అన్సారి ఈ విధముగా ఉల్లేఖించిరి. హజ్రత్ ఉబాదహ్ (రజి) హజ్రత్ అబూ హురైరహ్ (రజి)తో ఇట్లనిరి. ఓ అబూ హురైరహ్! మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసినప్పుడు మీరు మాతో లేకుండిరి. మేము కష్టాలలో, సుఖాలలో దైవ మార్గములో ఖర్చు చేయుదుమని, మాకు నచ్చినను, నచ్చకున్నను తమరి ఆదేశాలను తూచ తప్పక పాటించెదమని, మంచిని ప్రోత్సహించెదము, చెడును అడ్డుకొందుము అని, అల్లాహ్ తాలాను గూర్చి సత్యము పలుకుదుమని ఈ క్రమములో ఎవరైన మమ్ము దూషించినను వారి దూషణలను పట్టించుకోమని, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినచో వారికి అన్ని విధాలుగా సహాయ సహకారములు అందించెదమని, మా ప్రాణాలు, మా భార్య పిల్లలను రక్షించుకున్నట్లు హుజూర్ (స)ను రక్షించుకొందుమనే నిబంధనలపై ప్రతిజ్ఞ చేశాము. ఈ విషయాలన్నింటిపై మేము బైఅత్ చేశాము. ఫలితముగా మాకు స్వర్గమును వాగ్దానం చేయడం జరిగింది.

ఇవి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మేము చేసిన బైఅత్. వీటిని ఉల్లఘించిన వారు తమకు తామే నష్టాన్ని కల్గించుకుందురు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన బైఅత్ నిబంధనలను నెరవేర్చినచో అందుకు ప్రతిఫలముగా అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా చేసిన వాగ్దానమును కూడ పూర్తి చేయును.

హజ్రత్ ముఆవియా (రజి) ఒకసారి హజ్రత్ ఉస్మాన్ (రజి)కు ఒక లేఖ వ్రాసిరి. హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) వలన సిరియా మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రజలు నాకు వ్యతిరేకముగా నడుచుకుంటున్నారు. కావున వారిని మీరు సిరియా నుండి వెనుకకు పిలుచుకోండి లేనిచో నేను వారికి మరియు సిరియా ప్రజల నుండి దూరముగా వెళ్ళిపోవుదును. అందుకు హజ్రత్ ఉస్మాన్ (రజి) ఇట్లు సమాధానమిచ్చిరి. మీరు హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) ఒక వాహనంపై కూర్చోబెట్టి మదీనాలో ఉన్నటువంటి వారి ఇంటికి పంపించండి. అలా హజ్రత్ ముఆవియా (రజి) వారిని మదీనాలోని వారి ఇంటికి పంపించిరి. హజ్రత్ ఉబాదహ్ (రజి) హజ్రత్ ఉస్మాన్ (రజి) ఇంటికి వెళ్ళగా అక్కడ వారి చుట్టు ప్రక్కల ఎలాంటి అనుచరులు లేకపోయిరి. వారు హజ్రత్ ఉస్మాన్ (రజి)ను తమ ఇంట్లో ఒక మూలకు కూర్చొని ఉండటాన్ని చూశారు. అప్పుడు వారు హజ్రత్ ఉస్మాన్ (రజి) సమీపంనకు వెళ్ళిరి. హజ్రత్ ఉస్మాన్ (రజి) ఇట్లనిరి. ఓ ఉబాదహ్ బిన్ సామత్! మీకు మాకు మధ్య ఉన్నటువంటి అనుబంధము ఏమిటి?. అందుకు హజ్రత్ ఉబాదహ్ (రజి) ప్రజల ముందు నిలబడి ఇలా అనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి. నా తరువాత వచ్చే పరిపాలకులు మీకు నచ్చని పనులను చేయమని ఆదేశించెదరు. మీకు నచ్చిన పనులను అయిష్టపడుదురు. కావున ఎవరైతే అల్లాహ్ పట్ల అవిధేయత చూపునో వారి పట్ల విధేయత చూపవలసిన అవసరం లేదు. కావున మీరు మీ దేవుడు నిర్దేశించిన హద్దులను దాటకండి. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 564-565)

కొన్ని విషయాలలో భేదాభిప్రాయాలు కలుగవచ్చును. హజ్రత్ అమీరే ముఆవియా (రజి) మరియు హజ్రత్ ఉబాదహ్ (రజి) మధ్యలో ఏవో విషయాలలో బహుశా విభేదాలు రావచ్చును. గత జుమాలో కూడ ఇలాంటి ప్రస్తావన జరిగింది. హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో కూడ ఇలాంటి ఒక ఘటన జరిగింది. హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) ప్రారంభ కాలపు అనుచరులలో ఒకరు కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో స్వయముగా వారు సమస్యలకు పరిష్కారములను తెలుసుకొనిరి. అందుకే వీరు అందుకు అనుగుణముగా స్వయముగా ఆచరిస్తూ ఇతరులను కూడ ఆచరింపజేసేవారు. ఇలా చేయడమే ఉత్తమము అని తెలుపేవారు. హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో అమీరే ముఆవియాతో భేదాభిప్రాయాలు ఏర్పడినప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) అమీరే ముఆవియాకు ఇట్లు కబురు పంపిరి. వారిని నీవు ఏమి అడుగకుము. ఏ సమస్యలను గూర్చి వీరు పరిష్కారములు చూపుదురో వారిని చూపనివ్వుము. వారు మదీనాకు తిరిగి రాగా మరల సిరియాకు పంపిరి. (సునన్ ఇబ్నే మాజా కితాబు సున్నత్, హదీస్ 18)

కాని హజ్రత్ ఉస్మాన్ (రజి) కాలంలో కూడ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. కాని హజ్రత్ ఉస్మాన్ (రజి) వారి పరిస్థితుల కారణంగా మదీనాకు పిలిపించుకొనిరి. మొత్తానికి హజ్రత్ ఉబాదహ్ (రజి) ఒక గొప్ప స్థాయి గలదు. వారు అనేక విషయాలను విశ్లేషించేవారు. ఎందుకనగా వారు ఈ విషయాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో స్వయముగా నేర్చుకున్నారు. అందుకోసమే వారు భేదాభిప్రాయాలను వ్యక్త పర్చేవారు. కొన్ని విషయాలలో సూచనలు కూడ ఇచ్చేవారు. ఉదా॥ ధార్మిక విషయాలు. హద్దుల విషయాలు. వ్యాపార విధానాలు. ఇవి చాలా పెద్ద అంశాలు వీటిని ఇక్కడ ప్రస్తావించడం సాధ్యము కాదు. ఇలాంటి వాటిలో వీరు అమీరే ముఆవియా తో భిదాభిప్రాయాలను కల్గి ఉండేవారు. మొత్తానికి వారి వద్ద ఆధారములు గలవు. అందుకే వారు వాటిని విశ్లేషించి చెప్పేవారు. అమీరే ముఆవియా స్వయముగా విశ్లేషించుకునేవారు. కాని ఇక్కడ గుర్తుంచుకో వలసిన విషయమేమనగా ఖుర్‌ఆన్ మరియు హదీస్‌ల నుండి ఖచ్చితమైన ఆధారములను సేకరించనంత వరకు ప్రతి ఒక్కరు ఇలా భేదాభిప్రాయాలను వ్యాపింపజేయకూడదు. నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా గుర్తుంచుకోవలసిన ప్రాథమిక అంశమేమనగా, అల్లాహ్ తాలా నిర్దేశించిన హద్దులను దాటుటకు ఎవరు ప్రయత్నించకూడదు. ఆ హద్దులలోనే ఉండాలి. ఈ విషయాన్ని ప్రతి అహ్మదీయుడు తన ముందుంచుకోవాలి. విధేయత పరిధిలో అందరు ఉండాలి.

అతా ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) కుమారుడైన వలీద్‌ను నేనొక సారి కలిసాను. నేను వారితో మీ తండ్రి గారు అనగా హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) మరణించునప్పుడు మీకు చేసిన ఉపదేశం ఏమిటి? అని ప్రశ్నించాను. అందుక వలీద్ ఇలా సమాధానమిచ్చిరి.

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాక్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

మా తండ్రి గారునన్ను ఓ నా కుమారుడా! ఇటు రమ్ము. అల్లాహుకు భయపడుము. అల్లాహ్‌ను పూర్తిగా విశ్వసించనంత వరకు నీలో అల్లాహ్ పట్ల భయము కలుగదనే విషయాన్ని తప్పక గుర్తుంచు కోగలవు. అతనిని కాదని నీవు మరొకరిపై నమ్మకాన్ని పెంచుకున్నచో నీవు నరకంలో పడవేయుదువు అనే విషయాన్ని గుర్తుంచుకొనుము అని తెల్పిరి. (సునన్ తిర్మిజి, హదీస్ 2155)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) భార్య అయిన హజ్రత్ ఉమ్మే హర్రమ్ బిన్త్ మిల్‌హాన్ ఇంటికి వచ్చిపోతు ఉండేవారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు భోజనం ఏర్పాట్లు చేసేవారు. తలలో పెనులను చూసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రించేవారు. వారు నిద్రలోనే నవ్వుతూ మేల్కొనిరి. హజ్రత్ ఉమ్మే హర్రామ్ ఇట్లనిరి. నేను హుజూర్ (స) ఇలా అడిగినాను. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఎందుకు నవుచున్నారు?. అందుకు హుజూర్ (స) ఇలా సమాధానమిచ్చిరి. నా సమాజానికి చెందిన కొందరు వ్యక్తులను నా ముందు ప్రవేశ పెట్టడం జరిగింది. వారు దైవ మార్గములో యుద్ధం చేయుటకై ప్రయాణమైయ్యారు. వారుసముద్రములో ప్రయాణం చేస్తున్నప్పటికి వారు సింహాసనంపై కూర్చున్న రాజుల వలే కనిపించసాగిరి. ఉల్లేఖుడు ఈ పదాలను గూర్చి కొంచం సంకోచించెను. మొత్తానికి హజ్రత్ ఉమ్మే హర్రామ్ (రజి) ఇట్లనిరి. అందుకు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నన్ను కూడ వారిలో పరిగణింపబడునట్టు అల్లాహ్ తాలాతో దుఆ చేయగలరని వేడుకున్నాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమ్మే హర్రామ్ కొరకు దుఆ చేసిరి. మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రకు ఉపక్రమించగా మరల నవ్వుచూ మేల్కొనిరి. అందుకు నేను ఓ రసూలుల్లాహ్ మీరు ఎందుకు నవ్వుచున్నారు అని ప్రశ్నించితిని. అందుకు హుజూర్ (స) ఇట్లు సమాధానమిచ్చిరి. నా సమాజంలో కొందరు నా ముందు ప్రవేశపెట్టబడిరి. వారు దైవ మార్గములో యుద్ధం చేయుటకు బయలుదేరారు. హుజూర్ (స) ముందు తెల్పిన విధముగానే తెల్పినారు. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నేను కూడ వారిలో పరిగణింపబడుటకు నా కోసం మీరు దుఆ చేయగలరు. అందుకు హుజూర్ (స) నీ ముందుగానే వారిలో ఉన్నాము. హజ్రత్ ఉమ్మే హర్రామ్ ముఅవియా బిన్ అబూ సుఫ్యాన్ కాలంలో సముద్ర ప్రయాణంలో పాల్గొన్నారు.. సముద్రం నుండి బయటికి వచ్చిన తరువాత తన వాహనం నుండి క్రింద పడి మరణించిరి. (సహీ బుఖారి, కితాబుల్ జిహాద్, హదీస్ 2788–2789)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే హర్రామ్ ఇంటికి ఎందుకు వెళ్ళేవారనగా వారి కుటుంబ సభ్యులతో ఒక బంధుత్వము గలదు. అంతేగాని వారు హుజూర్ (స) స్వంత కుటుంబ సభ్యులు కాదు. హజ్రత్ ఉమ్మే హర్రామ్ హజ్రత్ మిల్‌హాన్ బిన్ ఖాలిద్ గారి కుమార్తే. బనూ నజ్జార్ తెగకు చెందినవారు. అనస్ (రజి) పిన తల్లి అవుతుంది. వారి తల్లి ఉమ్మే హర్రామ్ స్వంత అక్కా చెల్లలు. ఈ విధముగా ఉమ్మే హర్రామ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడ పిన తల్లి అవుతుంది. (అల్ ఇస్తియాబ్ పుట1931).

ఇమాం నోది ఇట్లు వ్రాసిరి. ఉమ్మే హర్రామ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క బంధువుఅని అనేక మంది పండితులు పేర్కొన్నారు. అందుకోసమే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్మొహమాటంగా మధ్యాహ్న సమయంలో వారి ఇంటికి వెళ్ళి కాసేపు నిద్రపోయేవారు. కాని బంధువు విషయంలో మాత్రం భిన్నాభిప్రాయాలు గలవు. మొత్తానికి బంధువే అయినప్పటికి పిన తల్లి అవుతుందా లేక మరేదైన బంధువుత్వం ఉందా అనే విషయంలోనే కొంత మేరకు భిన్నాభిప్రాయాలు గలవు. (అల్ మిన్‌హాజ్ బషర్, సహి ముస్లిం, ఇమాం నోది, హదీస్ 1912, )


మొత్తానికి అందరు బంధుత్వం గలదని తెల్పినారు. హజ్రత్ ఉమ్మే హర్రామ్ (రజి) ఇస్లాంను స్వీకరించినప్పుడు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై బైఅత్ చేసినారు. హజ్రత్ ఉస్మాన్ (రజి) కాలంలో వారు తమ భర్త అన్సార్‌కు చెందిన గొప్ప అనుచరుడైన హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి)తో కలసి దైవ మార్గములో యుద్ధం చేయుటకు బయలు దేరినారు. రోమ్ భూభాగంలో చేరి అక్కడ వీరమరణం పొందినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వప్నంలో చూసిన విధముగానే వారు అమరులైనారు.

బుఖారి యొక్క విశ్లేషణ అయినా ఉమ్దతుల్ ఖారి మరియు బుఖారి యొక్క మరొక విశ్లేషణ అయినటు వంటి ఇర్షాదుస్సారిలో హజ్రత్ ఉమ్మే హర్రామ్‌గారి మరణం హిజ్రి 27, 28 మధ్యలో సంభవించినది. మరి కొందరు మాత్రం అమీరే ముఆవియా కాలంలో వీరు మృతి చెందినట్లు పేర్కొన్నారు. మొదటి కథనమే నమ్మకదగ్గమైనది. చరిత్ర కారులు ఈ విషయాన్ని ఇలా తెల్పినారు. హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్‌కాలంలో ఈ సముద్రపు యుద్ధం జరిగింది. అందులో హజ్రత్ ఉమ్మే హర్రామ్ మృతి చెందినారు. ముఆవియా కాలంలో అనగా హజ్రత్ ముఆవియా పరిపాలన చేసిన కాలం కాదు. హజ్రత్ ముఆవియా (రజి) రోమ్ వారికి వ్యతిరేకముగా సముద్రపు యుద్ధం చేసిన సమయం. ఆ యుద్ధంలో హజ్రత్ ఉమ్మే హర్రామ్ (రజి) కూడ తమ భర్త హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి) తో పాటు ఆ యుద్ధంలో పాల్గొన్నారు. ఆ సముద్రపు యుద్ధము నుండి తిరిగి వస్తున్న సమయంలో హజ్రత్ ఉమ్మే హర్రామ్ (రజి) మృతి చెందిరి. ఈ ఘటణ హజ్రత్ ఉస్మాన్ (రజి) కాలంలో జరిగింది. (ఉమ్దతుల్ ఖారి సహి బుఖారి, సంపుటి 14, పుట 128, దారుల్ అహాయ అత్తారసుల్ అరబి, 2003)

జునాదా బిన్ అబి ఉమయ్యా ఇలా ఉల్లేఖించిరి. మేము హజ్రత్ ఉబాదహ్ (రజి) వద్దకు వెళ్ళినప్పుడు వారు అనారోగ్యముగా ఉన్నారు. మేము వారితో అల్లాహ్ మీకు ఆరోగ్యమును ప్రసాదించుగాకా! అని దుఆ చేసి వారితో ఇట్లన్నాము. మీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో స్వయముగా విన్నటువంటి ఒక హదీస్‌ను మాకు వినిపించండి. తద్వారా అల్లాహ్ తాలా మీకు ప్రయోజనంను చేకూర్చును. అందుకు వారిట్లనిరి. ఒకరోజు నభియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను పిలిపించిరి. మేము హుజూర్ (స) బైఅత్ చేశాము. వారు మాతో బైఅత్ ఈ విషయాలపై చేయించుకొనిరి. అవి ఇలా గలవు. మేము సంతోషంలో, బాధలో, లాభాలలో, నష్టాలలో మాపై ప్రాధానత్యను కల్పించుకొని ఎల్లప్పుడు ఆలకించెదము, ఆచరించెదము. అధికారం కోసం పదవిదారులతో పోరాడము. కాని బహిరంగముగా ఎవరైన అవిశ్వాస ధోరణిని అనుసరిస్తున్నచో వారితో పోరాటం చేయుదుము. (సహి బుఖారి కితాబుల్ ఫితన్, బాబ్‌ఖౌలున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం. హదీస్ 7055–7056)

అనగా బహిరంగముగా అవిశ్వాస ధోరణిపై బలవంతముగా నడిపించుటకు ప్రయత్నించినచో పోరాటం చేయుదుము. స్పష్టత ఉన్నచో పోరాడెదము. అది కూడ అనుమతి లభించినచో. సునాబిహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. మేము హజ్రత్ ఉబాదహ్ బిన్ సామాత్ (రజి) వద్దకు వెళ్ళాము. అప్పటికి వారు మరణంనకు దగ్గరలో ఉన్నారు. వారిని చూసి నేను ఏడుస్తుండగా, ఆగుము ఎందుకు ఏడుస్తున్నావు? అని అడిగిరి. దేవుని పై ప్రమాణం! ఒకవేళ నన్ను సాక్షిగా పిలిచినచో నేను నీ పక్షములో సాక్షము నిచ్చెదను. ఒకవేళ నాకు సిఫారిస్సు చేయు అనుమతి లభించినచో నేను నీ పక్షమున సిఫారిస్సు చేయుదును. ఒకవేళ నాకు శక్తినిచ్చినచో నేను మీకు ప్రయోజనంను చేకూర్చెదను. మరల వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణం! నేను విన్నటువంటి ప్రతి హదీస్, మీకు ప్రయోజనం చేకూర్చునట్టి ప్రతి హదీస్‌ను నేను మీ ముందు ప్రస్తావించాను. ఒక్క హదీస్‌ను మాత్రం నేను ఈ రోజు మీ ముందు ప్రస్తావించుచున్నాను. ఇప్పుడు నేను మరణపు అంచులో ఉన్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఎవరైతే అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవం లేదని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ సందేశహరులని సాక్ష్యమిచ్చెదరో వారిపై నరకం మూసివేయబడుతుంది. అనగా వారు ముసల్మానులు. (సహి ముస్లిం కితాబుల్ ఈమాన్,.. హదీస్ 29)

అల్లాహ్ తాలా ఈ అనుచరుల స్థాయిని అంతస్థును పెంచుగాకా! వీరు మనకు ఆధ్యాత్మిక విజ్ఞానంతో పాటు నిత్య జీవితంలో ఉపయోగపడే ఎన్నో విషయాలను మన వరకు చేర్చారు.



(ఖుత్బా జుమా, 18 జూన్ 2015) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: మానవుడు అనుక్షణం, అన్ని పరిస్థితులలో దు:ఆ చేస్తుండవలెను. రెండవది అమ్మా బినిఅమతి రబ్బిక ఫహద్దిస్ (అజ్జుహా:12) పై ఆచరించవలెను. మరల ఇట్లనిరి: అల్లాహ్ తాలా అందించిన వరములను ప్రకటించుకొనవలెయును. దీనితో అల్లాహ్ తాలా ప్రేమ హెచ్చించును. అతని వినయ, విధేయత కొరకు ఒక ఉద్రేకము కల్గును.

(తఫ్సిర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 4,పుట 649, అల్ హకం 10 ఏప్రిల్ 1903 సం॥)

అల్లాహ్ తాలా వరముల దృశ్యము మనము ప్రతిరోజు చూస్తూనే ఉన్నాము. కాని పర్యటించు సందర్భములో అల్లాహ్ తాలా వరములు అనేక రెట్లు అధికమగును. అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో కార్యక్రమములో శుభములు కల్గించును. ఇస్లాం సత్య సందేశము కూడ చాలా అధికముగా ప్రజల వద్దకు చేరుతుంది. అనంతరం అది ప్రజలపై ప్రభావమును చూపుతుంది.

క్రొద్ది రోజుల క్రితం నేను జర్మనీలో పర్యటించితిని. జర్మనీ వార్షిక సభలో పాల్గొనుట అసలు ఉద్దేశము అయినప్పటికి దానికి తోడు అల్లాహ్ తాలా స్వయంగా ఇస్లాం నిజమైన పరిచయమును, భోదనను ప్రజలకు చేరు విధముగా ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేయుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశించిన విధముగా మానవుడు అన్ని స్థితులలో దు:ఆలు చేస్తుండవలెను. నిశ్చయముగా దు:ఆ లేకుండ మనము ఒక్క అడుగు కూడ ముందుకు వేయుట కష్టతరమగును. స్వచ్ఛందముగా అల్లాహ్‌ను యాచించవలెను. అల్లాహ్ తాలా ఇందుకు అనుగ్రహించుగాక! మరల ఇట్లనిరి: దు:ఆల వలనే అల్లాహ్ వరములు లభించునప్పుడు లేదా మన దు:ఆ, ప్రయత్నము కంటే అధికముగా అల్లాహ్ తాలా స్వయముగా తన లక్షణములను, మహిమలను చూపుతూ తన వరములను అనేక రెట్లు ప్రసాదించినప్పుడు, అల్లాహ్ తాలా వరములను స్మరించుట, వాటిని గతం కన్న అధికముగా ప్రస్తావించుట తప్పనిసరి. ఈ చర్యయే విశ్వాసుల హృదయాలలో అల్లాహ్ ప్రేమను పుట్టించును. అల్లాహ్ తాలా శుభములు, వరములు అధికమవడం కొరకు, అతనిలో వినయ, విధేయత ఉద్రేకము కలుగును.

జర్మనీ సభ, ఇతర కార్యక్రమములలో అల్లాహ్ తాలా శుభములు కురిసినవి. ఇస్లాం, అహ్మదియ్యత్ సందేశము ఈ రోజులలో విస్తృతంగా దేశ నలుమూలలకు వ్యాపించినది లేదా వ్యాపించుచున్నది. అల్లాహ్ తాలా వరములను అధికముగా ప్రస్తావించు కొనవలెయునని ఇది మనకు గుర్తు చేయుచున్నది. జర్మనీ జమాఅత్ ప్రత్యేకంగా అధికముగా కృతజ్ఞతలు తెలుపవలెనని ఇది మనకు గుర్తు చేయుచున్నది. అల్లాహ్ తాలా శుభములు అధికమవడం కొరకు ఈ శుభములపై కృతజ్ఞత తెల్పుచూ అల్లాహ్ తాలా ఆస్థానంలో అధికంగా మోకరిల్లవలెను.

హృదయాల వరకు చేర్చుట అల్లాహ్ తాలా వరములు లేనిదే అసాధ్యము. అల్లాహ్ అనుగ్రహం లేనిచో ఎవరి హృదయము వరకు మానవుడు చేరలేడు. మానవుడు శతవిధాలుగా ప్రయత్నించిన అల్లాహ్ తాలా కోరనిదే ఏ సందేశము ప్రభావము చూపలేదు. కొన్ని సార్లు ఉద్రేకపూరితమైన ఉపన్యాసములు కూడ ఎలాంటి ప్రభావమును చూపవు. కాని ఒక సాధారణ, అందరికి అర్థమయ్యే విధముగా మాట్లాడిన విషయము చాలా ప్రభావము చూపును. దీని దృశ్యములు మనకు సభలో కనువిందు చేసినవి. అచటకు వచ్చిన ఇతర అతిథుల స్పంధనల ద్వారా ఈ విషయం బహిర్గతమైనది. ఇప్పుడు నేను వాటిని క్షుణ్ణంగా ప్రస్తావించెదను.

అల్లాహ్ తాలా కృపానుసారము జర్మనీలో తూర్పు ఐరోపా, మరియు పొరుగు దేశాల నుండి సభలో పాల్గొనుటకు అధిక సంఖ్యలో వచ్చిరి. అహ్మదీయులతో సంప్రదింపులు ఉన్నందున అహ్మదీయేతరులు, ముస్లిమేతరులు కూడ వాస్తవమును గ్రహించుట కొరకు అధిక సంఖ్యలో ప్పాల్గొనిరి. ఫలితంగా వర్తమాన ఇమామ్ దాసుల ప్రభావం వారిపై పడడంతో జమాఅత్‌లో ప్రవేశించిరి.

ఈ సంవత్సరము కూడ జర్మనీ వార్షిక సభలో పాల్గొనుటకు మెసిడోనియా, బూసానొయా, కోసూదూ, మోంటినగర్, బల్గారియా, అల్బానియా, లిటోయియా, రష్యా, హింగ్రి, లతూనియా, రిఒషియా, మరియు సలోషియా, లాంటి అనేక దేశముల నుండి బృందాలు పాల్గొన్నాయి. అదే విధముగా ప్రక్కనున్న ఐరోపా ఖండం నుండి బెల్జియం, హాలండ్, ఫ్రాన్స్, స్వీడన్, స్పెయిన్, ఇటలి, మొ॥ దేశాల నుండి అనేక బృందాలుగా నూతన అహ్మదీయులు, మరియు ముస్లిమేతర అతిథులు వచ్చిరి. ఇదేవిధముగా జర్మనీలో నివాసముంటున్న రష్యన్ జమాఅత్ సభ్యులు, మరియు అహ్మదియేతరులు, మరియు టర్కి అహ్మదీయులు, అహ్మదియేతరులు అధిక సంఖ్యలో పాల్గొనిరి. వారందరితో భేటి కూడ జరిగినది. ప్రశ్నోత్తరాల కార్యక్రమము కూడ కొనసాగినది. అందులోని కొందరి స్పందనలు ప్రవేశపెట్టదెను.

అల్బానియా నుండి పదహారుగురుతో కూడిన ఒక బృందము వచ్చినది. సభా కార్యక్రమాలను తిలకించిన తదుపరి వారిలో ఇరువురు బైఅత్ కూడ చేసిరి. ఒక మిత్రులు ఎడ్విన్ జీఫా గారు తన సతీమణితో సభలో పాల్గొనిరి. వీరిరువురు న్యాయశాఖకు చెందిన వారు. ఎడ్విన్ జీఫా గారు అహ్మదీయులు, కాని వారి శ్రీమతి ఇంకా బైఅత్ చేయలేదు. కాని సభా కార్యక్రమాలను వీక్షించిన పిమ్మట వారు కూడ బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో మమేకమైరి. అల్ హందు లిల్లాహ్. సభ అనుభూతులు ఎంతో అసాధారణమైనవని, ప్రేమానురాగాలు, నిస్వార్థ సేవను స్వయముగా చూసిరని వారు తెల్పిరి. వీరిరువురు న్యాయశాఖకుచెందిన వారైనను, ఇద్దరు న్యాయవాదులైనను, ఎడ్విన్ జీఫాగారి శ్రీమతి ఇలా తెల్పిరి. నాకు మావారు గతంలోనే అహ్మదీయ సందేశమును అందించిరి. మరియు చాలా రోజుల నుండి అహ్మదియ్యత్ యొక్క అందము నా హృదయంలో నెలువైనను, నేడు పూర్తి విశ్వాసంతో నేను అహ్మదియ్యత్‌లో చేరుచున్నాను. సమావేశ సంధర్భమంతయు ఆమె ఉద్రేకమునకు లోనైరి. వారు పెద్ద వయస్కురాలు కూడ కాదు. యుక్త వయస్సులోనే ఉన్నారు. మరియు యుక్తవయస్సు వారిలో కూడ వాస్తవమైన ఇస్లాం కొరకు అన్వేషణ కొనసాగించు శ్రద్ధ కల్గుచున్నది.

ఇదే విధముగా మరొక మిత్రులు ఇబ్రాహీం తుడ్‌షిలా గారు భేటి సమయమున తాను అహ్మదియ్యత్ స్వీకరించుచున్నట్లు ప్రకటించుకొని, బైఅతు చేసి అహ్మదియ్యత్‌లో చేరిరి. ఈ నిర్ణయము తీసుకొనుటలో నేను చాలా ఆలస్యం చేసినాని, అయినను పూర్తి విశ్వాసంతోనే నేను చేరుచున్నానని, నా ఈ నిర్ణయం ఎంతో సరైనదని వారు తన అభిప్రాయంను వ్యక్త పర్చిరి.

కొసోవా నుండి మరొక మిత్రులు అగ్రన్ గారొచ్చిరి. గతంలో కూడ వారు సభకు వచ్చిరి కాని గత సంవత్సరం కన్న ఈ సంవత్సరము సభ ఏర్పాట్లలో చాలా విస్తారత, స్పష్టమైన మార్పును గమనించారని తెల్పిరి. ఈ విస్తారత, మరియు మార్పులు అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహముల వలనే సాధ్యమగుచున్నవి. ఈ సంధర్భమున నిర్వాహకులదరు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయుటలో మిక్కిలిగా తమ వంతు కృషి చేయవలెను. మరియు వారిలో కృతజ్ఞత భావం అధికము కావలెను.

మెసిడోనియా నుండి 62 మంది గల ఒక బృందము జల్సాలో పాల్గొనుటకు వచ్చినది. అందులో 14 మంది క్రైస్తవులు, 27 మంది అహ్మదియేతరులున్నారు. వీరందరు 2000 కి.మీ దూరమును 36 గంటల పాటు ప్రయాణించి చేరుకున్నారు. వారిలో ఇరువురు టి.వి. చానల్స్ వారు కూడ ఉన్నారు. వివిధ దృశ్యాలను చిత్రీకరించి, అనేకులతో ఇంటర్వ్యూ తీసుకున్నారు. వారి ప్రాంతాలకు వెళ్ళిన తదుపరి ఈ దృశ్యాలన్నింటిని ఒక చిత్రంగా రూపొందించి వారి చానల్‌లో ప్రసారం చేస్తామని తెలిపిరి.

మెసిడోనియా నుండే వచ్చిన మరో అతిథి సభలో పాల్గొనిరి, సభ స్మృతులతో తిరిగి వెళ్ళుచున్నాను. ఈ సభ ఏర్పాట్లను చూసినచో మరే సంస్థ కూడ ఈ విధంగా ఏర్పాట్లు చేయలేదని, సంపన్న దేశాలు కూడ ఇంతటి ప్రమాణాలతో సభలను నిర్వహించలేవని నేను సగర్వముగా తెల్పుచున్నాననిరి.

మెసిడోనియాకు చెందిన మరొకరు, నేను జీవితంలో మొదటి సారి ఇంత మంచి మనషులతో భేటి అయినాను. ఇప్పుడిక్కడ నాకు లభించిన ఇస్లాం సందేశము నన్ను అత్యధికముగా ప్రభావితం చేసినది. ఇచటి గోడలపై వ్రాసిన నినాదాలన్ని కేవలం అక్షరాలుగా కాకుండ వాటిని మీరు వాస్తవముగా ఆచరించి చూపుతున్నారు. ఈ అంశాలన్ని నా హృదయాన్ని ప్రభావితం చేసాయనిరి.

మెసిడోనియా నుండి వచ్చిన అతిథిలలో ఒక పాత్రికేయుడైన టోని ఇట్లనిరి; నేను ఒక పాత్రికేయునిగా అనేక దేశాల కార్యక్రమాలలో పాల్గొన్నాను కాని ఈ కార్యక్రమము అన్నింటికన్న ఉత్తమమైనది. ఎంతో ఉన్నతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఇచట క్రమ శిక్షణ గలదు. దైవం దృష్టిలో అందరు సమానమే అను విషయం నన్ను అధికంగా ప్రభావితం చేసినది. అందరిలో సహనం గలదు. విభిన్న ధర్మముల, భాషల, జాతుల వలన పరస్పర సంబంధాలలో ఎలాంటి విభేదాలు ఉత్పన్నమవలేదు. ఒక ముస్లిమేతరునైన నాకు ఇది గర్వించదగిన విషయం.

మరల మెసిడోనియా నుండే వచ్చిన అతిథులలో నుండి ఒకరు ఇట్లు తెల్పిరి. నేను మొదటి సారి ఈ సభలో పాల్గొన్నాను. నాకు సర్వము క్రొత్తగా యున్నది. ఇస్లాంలో ఇలాంటి ఒక సంస్థ ఉన్నట్లు నాకు మొదటి సారి తెలిసినది. ఈ సభలో పాల్గొనిన తరువాతే విజ్ఞానవంతుడిగా నన్ను నేను భావించుకొనుచున్నాను. నాకు అహ్మదియ్యత్‌ను గూర్చి ఈ సభలోనే అధిక విషయాలు తెలిసినవి. అంతేగాకా అనుభవం కూడ కల్గినది. నేను ఈ సంస్థ సభ్యుడినే అను భావన నాలో కల్గుచున్నది. ఇంతగా ఏకమవటం, మరియు అందరికి వసతులు కల్పించటం ఇది ఒక గొప్ప విషయం.

తదుపరి వారితో నా భేటి కాగా వారు నాతో ఇట్లనిరి. నేను వినిన మీ ప్రసంగము నుండి అహ్మదియ్య ముస్లింలకు, అహ్మదియేతరులకు గల భేదాన్ని పరిశీలించెదను. అహ్మదీయులకు, అహ్మదియేతరులకు గల భేదము ఏమిటి ? అనునదే వారి ప్రశ్న. మరల వారు ఇట్లనిరి. మీ ప్రసంగము నన్ను ప్రభావితున్ని చేసినది. మా దేశములో మరియు ఇతర దేశాలలో ఏక్కడైతే అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడలేదో, అచటకు అహ్మదియ్య అధికారులను పంపించి వారందరికి అహ్మదియ్య జమాఅత్ గూర్చి తెల్పగలరనునదే నా కోరిక. ఇలాంటి అభ్యర్ధనలు కేవలం ఒకటి రెండు దేశాల నుండి కాకుండ అనేక దేశాలనుండి వస్తున్నాయి.

మెసిడోనియా బృందములోని మరొక అతిథి డ్రాగన్ గారు ఇట్లనిరి. ముస్లింలతో మెదటి సారి ఇంత సమీపంగా నాకు పరిచయం ఏర్పడినది. ఇస్లాం బోధన గూర్చిన ఉపన్యాసములను విన్నాను. మమ్ములను ఎప్పటి నుండో తెలసిన వారిగా ఇక్కడి ముస్లిములు స్వాగతించారు.

బోసిన్యా నివాసి అయిన ఒక మిత్రుడు ఇట్లనిరి. గతములో నాకు జమాఅత్ వారితో ఇంత అన్యోన్యత ఉండేది కాదు. కాని అహ్మదియ్య జమాఅత్ ఇమాంతో సమావేశమైన తరువాత ఒక అసాధారణ మార్పు కల్గినది. జమాఅత్ పట్ల, ప్రత్యేకంగా ఖలీఫతుల్ మసీహ్ పట్ల నాకు చాలా గౌరవము ఏర్పడినది.

స్వీడన్ నుండి ఒక రష్యాన్ కుటుంబం సభలో పాల్గొనుటకు వచ్చెను. వారితో పాటు వారి ఒక మిత్రుడు అయితురే గారు కూడ తన కుటుంబముతో సభలో పాల్గొనుటకు వచ్చిరి. వారు 2013 సంవత్సరములో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. కాని నన్ను కలవలేకపోయిరి.. వీరు చాలా ఉద్రేకులు, ఉత్సాహవంతులు కూడ. వారితో సమావేశం జరుగుచున్న సమయంలో ఇన్ని కార్యక్రమములు కొనసాగుచున్నందున అవకాశం దొరకదని అలోచించెవాణ్ణి, అయినను అదృష్టం కొద్ది అవకాశం లభించినది అని పదే పదే తెల్పేవారు. మన ముబల్లిఘ్ గారు వారిని గూర్చి ఇలా వ్రాసిరి. సభకు వచ్చుచున్నప్పుడు ప్రతి రెండు గంటలకు ఒక సారి నిలుచుచు తన కాలు నొప్పిని సరిచేసుకుంటు వచ్చేవారు, కాని తిరుగు ప్రయాణంలో ఏకధాటిగా 70 గంటల పాటు ప్రయాణం చేసి గమ్యం చేరుకొనిరి. గృహము చేరుకొనిన పిదప దారిలో విశ్రాంతి తీసుకోకుండ ఏలా ప్రయాణించ గలిగారు అని అడగగా ఇదంతయు వార్షిక సభ శుభముల ఫలం, వాస్తవానికి తిరుగు ప్రయాణంలో నాకు నొప్పి గలదను విషయమే గుర్తుకు రాలేదని తెల్పినట్లు తెల్పిరి.

క్రోషియన్ బృందములోని ఒక సభ్యుడు యాసజపా గారు ఇట్లనిరి. వార్షిక సభలో పాల్గొనుటకు పూర్వమే నేను వర్తమాన అధినేత పుస్తకము వరల్డ్ క్రైసెస్ అండ్ పాత్‌వే టు పీస్ ను చదివినాను. ఇదే విధముగా 2014, 2015 సంవత్సర శాంతి సందేశములలోని ఖలీఫతుల్ మసీహ్ రెండు సందేశములను చదివినాను. కొన్ని సమస్యలలో జమాఅత్ అధినేత కఠినంగా వ్యవహరిస్తారని, కఠిన స్వభావికులని నేను ఊహించితిని. కాని భేటి అయిన తదుపరి నా ఈ ఊహా దూరమైనది. అనంతరం జమాఅత్ గూర్చిన అంశాలను గూర్చి వారు పరిశోధన చేయసాగిరి.

హంగ్రీ నివాసులైన ఒక మిత్రులు మేజేఈ గారిట్లనిరి. పోలీస్ శాఖలో వివిధ పదవులపై వీరు పని చేసిరి. వీరు మతపరంగా క్రైస్తవులు. వారు తమ భావాలను ఇట్లు తెల్పిరి. చిన్నలు, పెద్దలు ప్రతి ఒక్కరు పరస్పరం సలాం చేసుకొనుచుండిరి. అనురాగముతో పలకరించుకొనుచుండిరి. వారి భాష నాకు అర్ధం కాలేకపోయినను వారు పరస్పరం ప్రేమను పంచుకొనుచున్నారని వారి హావభావాల ద్వారా నాకు అర్ధమైనది. నేనొక నూతన ప్రపంచమును చూస్తున్నాను. తూర్పు నుండి పడమర వరకు ఇటువంటి సన్నివేశాన్ని నేనెప్పుడు చూడలేదు. నిశ్చయంగా నేను నా మిత్రులకు, బంధువులకు, ఇతరులకు జమాఅత్ యొక్క ఈ సందేశమును అందించెదను.

హంగ్రీకి చెందిన మరొకరు గాబోర్ పీటర్ గారిట్లనిరి. వీరు ధార్మికంగా యూదులు, మన ముబల్లిఘ్ గారు ఇలా తెల్పిరి. సభలో పాల్గొనక ముందు ఇస్లాం, మరియు యూదత్వం గూర్చి చర్చించగోరినచో అప్పుడప్పుడు వితండవాదం చేసేవారు. కాని వారు నాతో భేటి అయిన తరువాత ఇట్లు అభిప్రాయ పడిరి. మీరు కేవలం అందరిని ప్రేమించు, ఎవ్వరిని ద్వేషించకు పై విశ్వాసాన్ని తీసుక రావడం గాకా దానిని ఆచరించి చూపుచున్నారు. హంగ్రీలో జమాఅత్‌కు ఏ అవసరం యున్నను, ఎటువంటి సమస్య ఎదురైన సహాయము చేయుటకు నేను సిద్దము. ఈ మార్పులను అల్లాహ్ తాలా సృష్టించుచున్నాడు.

హెంగ్రీ నుండి వచ్చిన వారిలో ఒక మిత్రులు ఇస్మాయిల్ గారుండిరి. వారు బోర్కీనా ఫాసు నివాసస్తులైనను హంగ్రీలో యుంటున్నారు. వారి శ్రీమతి పేరు హంగ్రీన్. అచట వారు కొంత కాలం క్రితమే బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. వారికి ఇద్దరు కుమార్తెలు గలరు, వారిద్దరు కూడ ఇస్మాయీల్ గారి వెంట జల్సాకు వచ్చుటకు సిద్దమైనారు. కాని వారి శ్రీమతి ఆ ఇద్దరు కుమార్తెలను విడిగా పంపుటకు నిరాకరించిరి. పైగా ఏ ముస్లిం సంస్థలో కలుస్తున్నారో తెలియడం లేదనిరి. అందుకొరకే ఆ ఇద్దరిని వారి అమ్మమ్మతో సభకు పంపిరి. ఇచటకు వచ్చినచో వారిపై తప్పక ప్రభావం పడును. అదే జరిగినది. ముందుగా జల్సాకు ముందు కార్యక్రమములను చూసిరి. ఒకే నాయకుడు, ఒకే సంఘము అను వీడియో క్లిప్‌ను కూడ చూపించడం జరిగినది. దీని వలన కూడ వారిపై ఒక ప్రత్యేక ప్రభావం పడినది. సభా ప్రాంగణము చేరుటకు పూర్వమే వారి అలోచనలో మార్పు కల్గెను. ముందుగా నేను తల కప్పుకొనుటకు ఏమి తీసుక రాలేదనెను. తదుపరి తోటివారితో చున్ని, స్కాఫ్ అడిగితీసుకొని తలను కప్పుకొనిరి. వీరు చాలా ఉద్రేకులు. భేటిలో నేను ఒక క్రొత్త ప్రపంచమును చూస్తున్నాను. మరియు మా అనుమానములన్నియు దూరమైనవనిరి.

సెంట్రల్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్రికాకు చెందిన మరో మిత్రులు సులెమాన్ గారు జర్మనీలో ఉంటున్నారు. వారిట్లనిరి. నాకు సభ ఆహ్వానం అందినప్పుడు 50 లేదా 100 మందితో కూడిన ప్రచార సమావేశముండును, కొందరు సంభాషించుదురు. విందు ఉండును. అనంతరం అందరు తమ తమ ఇంటికి వెళ్ళిపోవుదరని నేను భావించాను. కాని నేను ఇక్కడకు వచ్చిన తదుపరి నా అభిప్రాయం పూర్తిగా భిన్నంగా మారిపోయినది. వేల సంఖ్యలో ప్రజలు ఏకమైనారు. సభా సన్నివేశాలు మంత్రజాలంతో నిండిపోయినవి. దాని నుండి బయటపడలేక పోతుంటిమి. ఇక్కడి ప్రతి వస్తువు మమ్ములను మంత్రముగ్దులను చేయుచున్నది. మీ ప్రచార శైలి విభిన్నమైనది. ఈ విధానంలో ప్రచారమును కొనసాగించినచో దురదుష్టవంతుడు తప్ప మరెవరు నిరాకరించరు.

మోంటినెగ్రూ నుండి వచ్చిన మరొక మిత్రులు రాఘిబ్ షప్తాఫీ గారిట్లనిరి. నేను ఉపన్యాసములను శ్రద్ధతో విన్నాను, ఏర్పాట్లను చూసినాను, ఇవన్నియు అసాధారణమైనవి.

రాఘిబ్ గారు ఇంకా ఇట్లు తెల్పిరి. మోంటినెగ్రూ ముస్లింలలో అహ్మదియ్య జమాఅత్ నవూజ్ బిల్లాహ్ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించరని అంతట వ్యాపించినది. కాని జమాఅత్‌ను సమీపంగా చూసిన వారికి మౌల్వీలు చేసిన ప్రచారం అసత్యమని వెంటనే తెలిసిపోవును.

బెల్జియంలో నివాసముంటున్న మరాకిష్‌కు చెందిన మరొక మిత్రులు ఇట్లనిరి. నేను నా భావాలను వెళ్ళడించ లేకపోవుచున్నాను. ఈ ఆధ్యాత్మిక సమావేశము నా మనసును గాఢంగా ప్రభావితం చేసినది. ఇస్లాం నిజమైన చిత్రమును నేను ఇచటనే వీక్షించినాను. మరల ఇట్లనిరి. ఖలీఫతుల్ మసీహ్‌ను దర్శించుకొని, వారి ఉపన్యాసములను వినిన తదుపరి అహ్మదియ్యత్ పట్ల గల నా అభిప్రాయంను నేను మార్చుకున్నాను. అల్లాహ్ తాలా నన్ను ఈ జమాఅత్‌లో చేర్చునుగాక!, మరియు ప్రపంచమంతట ఈ సందేశమును అందించు అవకాశం ఇచ్చునుగాక!

ఒక జర్మనీ మిత్రులు హేకూ ఫర్ హీంకల్ గారిట్లనిరి. అహ్మదియ్యత్ గూర్చి తెలుసుకొనుట నాకిదే ప్రధమ సంవత్సరము. మరల హుజూర్ గారిని గూర్చి ఇలా తెల్పిరి. వారు ప్రసంగించినదంతయు సత్యముతో కూడుకున్నది. మానవులందరు దీనిని ఆచరించడం ప్రారంభించినచో ప్రపంచమంతయు శాంతిమయమై పోవును. నేను నా ఊహాలకు మించి ఇచట ఇస్లాంను గూర్చి తెలుసుకున్నాను. ఇది నాకెంతో ఆనందమును కల్గించుచున్నది.

జజాయిర్ కోమ్రూజ్‌కు చెందిన నూతన అహ్మదియుడైన హన్లి అన్వాన్ గారిట్లనిరి. మూడు వారాల క్రితమే వారు బైఅత్ చేసిరి. నేను ముస్లింగా యుంటిని. కాని నాకు స్థిరత్వం లభించేది కాదు. నిన్న ఖలీఫతుల్ మసీహ్ వెనుక జుమా చదువగా చాలా ఆనందము కల్గెను. జీవితంలో మొదటిసారి నమాజ్‌లో రోధించినాను. జమాఅత్‌లో చేరుటకు పూర్వము నా పనులన్ని చిక్కులలో నుండెను. కాని ఏప్పుడైతే నేను జమాఅత్‌లో చేరినానో నా

పనులన్నియు సునాయసంగా పూర్తిగావించ బడినవి.

ఒక విధ్యార్థి ఎడ్‌గ్రోస్ ఇట్లనిరి. ఇక్కడి సభకు రాక పూర్వము ఎలక్ట్రానిక్ మీడియా వలన ఇస్లాం గూర్చి నా అభిప్రాయం చెడుగా ఉండేది. కాని ఉపన్యాసములను విని, సభా కార్యక్రమములను చూసినచో అంతా భిన్నముగా అనిపించినది. ప్రజల వ్యవహారము ఎంతో అనుకూలంగా నుండెను. నిజమైన ఇస్లాంను నేను మీలో చూచున్నాను.

ఇదే విధంగా అనేకులు వారి అభిప్రాయములను తెల్పిరి.

లెథువీనియా నుండి వచ్చిన మరో న్యాయవాది ఇల్లా తమ అభిప్రాయంను వ్యక్త పరచిరి. నేను సభలో పాల్గొని చాలా ప్రభావితుడినైనాను. నేను మీ ఖలీఫా గారి ఉపన్యాసమును విన్నాను. ఇస్లాం గూర్చి ఇది నాకు ఒక నూతన అనుభవం. ఇచటకు వచ్చినందుకు నాకు నిజమైన ఇస్లాం బోధన గురించి తెలిసినది.

బోసిన్యాకు చెందిన మరొక మిత్రులు ఇట్లనిరి. ఒక సజీవ దైవ ఉహా చిత్రమును ఖలీఫతుల్‌మసీహ్ ప్రవేశపెట్టిరి. దేవుడు నేడు కూడ సజీవంగానే యున్నాడని అహ్మదియ్య జమాఅత్ ఒకటే ప్రకటించుచున్నది, చూపించుచున్నది. అంతే గాక మీరు ఈ విషయమును చాలా సాధారణమైన అక్షరాలలో, విశిష్టతతో ప్రకటించి చూపినారు.

జర్మనీ మరియు బెల్జియం సరిహద్దు ప్రాంతంలో నివాసముంటున్న మరో మిత్రులుడు ఇట్లు తెలిపిరి. జర్మనీ సభకు రాకపూర్వము నేను ధర్మము, జమాఅత్ పట్ల శ్రద్ధ చూపే వాడిని కాదు. కాని సభలో పాల్గొనిన తదుపరి నా మనోభావాలు పూర్తిగా మారిపోయినవి. ఏ జమాఅత్ పట్ల నేను శ్రద్ధ వహించలేదో, ఆ జమాఅత్‌యే నేడు వార్షిక సభ రూపంలో నా జీవితంలో ఒక బృహత్తర మార్పును చేకూర్చినది. తదుపరి వారు తన ఒక స్వప్నమును వినిపించిరి.

ఇదే విధముగా జర్మనీకి చెందిన మరొక మిత్రులు పేయిట్రిక్ గారు ఇట్లనిరి. నేడు నాకు బైఅత్ చేయు అదృష్టం కల్గినది. అందుకు గల కారణం నేడు ఖలీఫతుల్ మసీహ్ గారు జర్మనీ ప్రజలనుద్దేశించి ప్రసంగించడం. నాకు అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ ద్వారా స్వఛ్ఛమైన ప్రేమానురాగాలు కనువిందు చేసినవి. నా హృదయం ప్రేమానురాగాపు కాంతితో నిండినది.

సీరియా నివాసులైన మరో మిత్రులు అబ్దుల్లాహ్ గారుండిరి. వీరి తండ్రి అనేక సంవత్సరముల క్రితం నుండే అహ్మదీయులు. వీరు వారి తండ్రితో రష్యాలో ఉండేవారు. కాని ఇప్పుడు చదువు కొరకు హాలెండులో ఉంటున్నారు. వారి తండ్రి ద్వారా వారికి అహ్మదియ్య సందేశము అందుచున్నను వారు ఇంకా అహ్మదియ్యత్‌ను స్వీకరించలేకుండిరి. సభలో పాల్గొనుటకు పూర్వము ప్రాంతియా ముబల్లిఘ్ గారితో ప్రతి రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యమును గూర్చి ప్రశ్నలు, జవాబుల రూపంలో చర్చ కొనసాగుచున్నను వీరు అహ్మదియ్యత్‌ను స్వీకరించలేక పోయిరి. చివరికి ముబల్లిఘ్ గారు వారిని మీరు దుఆ చేయండి. ఆవేదనతో, ఆక్రంధనలతో ఓ అల్లాహ్ నాకు మార్గదర్శనం చూపుమని దుఆ చేయగలరని సూచించిరి. అందుకు వారు కూడ నేను దుఆ చేయుదుననిరి. సభలో రెండవ రోజు నా ప్రసంగము ఉండెను. తదుపరి ప్రచారం చేయబడుచున్న సభ్యులతో ఒక సమావేశముండెను. ఆ సమావేశంలో వారు పాల్గొన్నారో లేదో తెలియదు. ఏమైనప్పటికి ప్రసంగపు రోజున మన ముబల్లిఘ్ గారితో ఖుర్‌ఆన్ ద్వారా నాకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యమునకు ఒక ఆధారం చూపమని కోరిరి. మన ముబల్లిఘ్ గారు వారికి ఆధారం చూపిరి. మరియు జమాఅత్ అభివృద్ధి చెందు భవిష్యవాణులను కూడ చదివి వినిపించిరి. అప్పుడు నేను బైఅత్ చేయుదునని వారు ప్రకటించుకొనిరి. ఎందుకనగా సభలో పాల్గొనిన తదుపరి అల్లాహ్ తాలా నాకు నిదర్శనమును చూపెను. రాత్రి నేను అల్లాహ్ తాలాతో చాలా దుఃఖించుచు, రోధించుచు దుఆ చేసి నిద్రించితిని. స్వప్నములో ఇట్లు చూచితిని. ఒక గోడపై సృష్టమైన పెద్ద అక్షరాలతో అల్ అహ్మదియ్య అని వ్రాసి యున్నది. మరియు అందులో అసాధారణమైన కాంతి వికసించుచున్నది అని తెల్పిరి. అదేవిధముగా నేను జర్మనీలతో ఉపన్యసించు చున్నప్పుడు కూడ వారు తన మనస్సులో ఒక సంకేతమును కోరుకున్నట్లు తెల్పిరి. మరల ఇట్లు తెలిపిరి. ఇంతలోనే నా మదిలో ఖలీఫతుల్ మసీహ్ వెంట వారి సమీపంలో నిలబడు అవకాశం నాకు లభించవలెయుననే కోరిక కల్గెను. ఆ తదుపరి కొద్ది సమయంలోనే ఒక నిమిషం కొరకు నాకు కునుకు వచ్చినట్లు అనిపించెను. మరియు నేను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ వెంట నిలిచినట్లు నాకు అనిపించెను. అనంతరం సత్యము సృష్టమైనదని వారనిరి. మరల వారిట్లనిరి. ఖుర్‌ఆన్ షరీఫ్ నుండి ఆదారమును కేవలం నేను నా మనస్సు కుదుటపడుటకు, మరియు సంతృప్తి చెందుటకు మాత్రమే అడిగితిని, వాస్తవం ఏమటినగా దుఆ తదుపరి మరియు ఆ స్వప్నం తదుపరి నాకు సత్యం తెలిసినది. తదనంతరం వారు బైఅత్ చేసిరి.

అల్ జజాయిర్ నుండి వచ్చిన ఒక మిత్రులు వారి అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. ప్రతి సారి సభలో పాల్గొనడం వలన నా విశ్వాసం అసాధారణముగా హెచ్చించుచున్నది. ప్రతి సారి అల్లాహ్ తాలా యొక్క అసమాన దృశ్యములను చూచు చున్నాను. నేను సభలో ఉన్నప్పుడు సభలో కాకుండ స్వర్గంలో ఉన్నట్లు భావించు కొనుచున్నాను. ఇచట విభిన్నమైన భాషలవారు, జాతులవారు, కులాల వారు, విభిన్న మనస్తత్వం గలవారు ఏకమైనను అందరు పరస్పరం అస్సలాము అలైకుంను తెల్పుకోవడం చూసినట్లయితే అల్లాహ్ తాలా స్వర్గంలో కానుకగా స్వర్గస్తులకు అందించినట్లుగా తహియ్యతున్ ఫీహా సలామున్ అన్నట్లుగా భావించుచున్నాను.

ఇటలి నుండి వచ్చిన ఒక క్రైస్తవ సోదరులు ఇట్లనిరి. వీరు ఇటలీలోని రిలీజియన్ ఆఫ్ పీస్ అను ఒక సంస్థకు జనరల్ సెక్రటరి. వాటికన్ సిటిలో చాలా పేరు ప్రఖ్యాతలు గలవు. అదేవిధముగా వారు క్యాథలిక్ తియాలజిపై అనేక పుస్తకములు వ్రాసిరి. వారు చాలా మంచి ప్రభావంతో వెళ్ళిరి. అంతేగాక వారు ఇటలీకి తిరిగి వెళ్ళి వేల సంఖ్యలో ప్రజలు చదువుచున్న వారి స్వంత సంచికలో ఒక వ్యాసం ను కూడ వ్రాసిరి. వ్యాసంలో వారు ఇలా వ్రాసిరి. వార్షిక సభల దృశ్యం చాలా అధ్బుతమైదని నేను అంగీకరించుచున్నాను. మానవుని దృష్టి పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాసిన అందరిని ప్రేమించు, ఎవ్వరిని ద్వేషించకు అను సందేశంపై పడినచో వాస్తవానికి వీరు ముస్లిములేనా? అను ప్రశ్న ప్రథమముగా ఉద్భవించును. ఇందులో ఎలాంటి అనుమానం లేదు, వాస్తవానికి వీరు ముస్లిములే. అచటి పరిసరాలు అద్భుతమైన ప్రేమానురాగాలతో నిండి యున్నవి. నేను స్వయంగా వీక్షించినాను అచట విభిన్న జాతులకు చెందిన వేల సంఖ్యలో గల వృద్ధులు, యువకులు, బాలలు ప్రతీ ఒక్కరు ఒక పటిష్టమైన జమాఅత్‌కు ప్రాతినిధ్యం వహించుచున్నారు. అచటి జనులు వందల సంఖ్యలో ఎలాంటి వేతనం లేకుండ పనులు చేయుచున్నారు. ఈ విషయం కూడ నన్ను చాలా ప్రభావితున్ని చేసినది. అంతేగాకా ఆశ్చర్యకరమైన మరో విషయం ఏమిటనగా ప్రతిరోజు నన్ను హోటల్ నుండి సభా ప్రాంగణమునకు తీసుకెళ్ళు వ్యక్తి ఈ వార్షిక సభలో వేతనం లేకుండ పని చేయుట కొరకు రెండు వారములు సెలువులు తీసుకున్నట్లు తెల్పినాడు. మరల ఆ మిత్రుడు నా గూర్చి ఇలా తెల్పెను. ఖలీఫా గారి ప్రసంగం చాలా ప్రభావం చూపినది. ఆ ప్రసంగం సన్మార్గం వైపు దారి చూపునది. ఆ ప్రసంగంలో ప్రేమాభిమానాలు, స్నేహం, ఐక్యమత్యము, బందుత్వము మొ॥నవి కలవు. ఇలాంటి క్లుప్తమైన వ్యాసాన్ని వారు అచట ప్రచురించిరి.

సభలో పాల్గొన్న సిరియన్ వైద్యులు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. క్రమశిక్షణతో కూడిన ఇంతటి సంస్థను నేను నా జీవితంలో మరెక్కడ చూడలేదు. మేము ఆరుగురు వ్యక్తులను సవరించలేము కాని ఇచట సుమారు నలబై వేల ప్రజలు ఏకమైనను ఎలాంటి తొక్కిసలాట, ఎలాంటి ఘర్షణ వాతావరణం లేదు. నేను నా హృదయపూర్వకంగా హజ్రత్ మిర్జా గారిని, మరియు వారి ఖలీఫా గారిని, వారి జమాఅత్‌ను గౌరవించుచున్నాను. నేను

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

బరాహీనె అహ్మదియ్యను పూర్తిగా చదివినాను. దైవ ప్రమాణంగా తెలుపుచున్నాను 19వ శతాబ్దములో ఇస్లాం రక్షణకు ఇటువంటి పుస్తకము అరబ్‌లో గాని, మరే దేశములలో గాని వ్రాయబడలేదు. అల్లాహ్ తాలా ఆ మిత్రుని మనస్సును తెరచి, సత్యమును స్వీకరించు అనుగ్రహము ప్రసాదించు గాక!

అల్లాహ్ కృపాను సారంగా సభ శుభములు అసాధారణమైనవిగా ఉ ండును. మరియు అసాధారణమైన ప్రభావంను కల్గి ఉండును. కొన్నింటినే నేను ప్రస్తావించినాను. ప్రస్తావించిన ఆ కొన్నింటిని కూడ సంక్షిప్తంగా ప్రస్తావించటం జరిగినది.

ఇదే విధముగా కొందరు అతిథులు భయ భ్రాంతులు చెందుచు తమ రక్షణను గూర్చి ప్రస్తావించగా, మరికొందరు విశిష్టతలను ప్రస్తావించిరి. కాని శ్రద్ద చూపించవలసిన విషయములను గూర్చి ఏమియు ప్రస్తావించలేక పోయారు. అతిథులు బిడియం వలన కూడ సూచించలేక పోయారు. ఇక్కడ ఇద్దరు స్త్రీలు ఆ విషయాలను సూచించినవారున్నారు. వారిలో ఒకరు స్త్రీలలో రొట్టెలను, కూరలను అధికంగా వృధా చేయుచుండగా దానిని నేను చూసితిని, అనేక విశిష్టతలు గల చోట ఈ లోపాలను దూరం చేయుటకు ప్రయత్నించవలెనని అల్బానియాకు చెందిన స్త్రీ తెలిపిరి. కావున జర్మనీకి చెందిన యాజమాన్యం, ప్రత్యేకంగా స్త్రీల విభాగం వారు రొట్టెలను, కూరలను వృధా చేయకూడదని భోజనం చేయువారికి సూచించుతు ఉండవలెయును.

అదే విధముగా మెసిడోనియా నుండి వచ్చిన మరో స్త్రీ నివాస స్థావరాల గూర్చి సూచించుచు నివాస స్థావరాలు చాలా దూరంగా నుండెను. మేము చాలా దూరం నుండి ప్రయాణించి రావడం వలన అలసిపోయేవారమని అభిప్రాయపడిరి. జర్మనీ నిర్వాహకులు ఇట్టి వారి కొరకు సమీప స్థావారాలను ఏర్పాటు చేయవలెను.

ఇదే విధముగా వార్షిక సభాధ్యక్షులు కూడ కొన్ని విషయములను వ్రాసుకొనిరి. తమ ముందుకు వచ్చిన విషయాలను వ్రాసుకొన్నచో అది ప్రగతి పథం వైపు నడిపించును. ఇటు వైపు కూడ రానున్న రోజులలో శ్రద్ధ చూపవలెను. ఒక వైపు ప్రజలు చెత్తను పారవేయడం, మరో వైపు శుభ్రతను పాటించక పోవటం వంటి వాటి వైపు ప్రజలు ప్రత్యేకంగా శ్రద్ధ చూపవలెను. ప్రతి ఒక్కరు మరొకరికి శుభ్రతను గూర్చి గుర్తు చేస్తుండవలెను. మరికొందరు తెలిపినట్లుగా వంటశాలలో వండే వంటలన్నియు ఒకే రకంగా ఉంటున్నాయి. మరికొందరు పాస్థా (ఒకరకమైన జర్మనీ వంట) లేదని అభిప్రాయపడిరి. ఇక పై పాస్థా ఏర్పాటు కూడ చేయవలెను. ఇచటకు వచ్చు అహ్మదీయుల ముఖ్య ఉద్దేశం ఆధ్యాత్మిక ఆహారమును పొందడమై ఉండవలెను. అందువలన అహ్మదీయులకు ఇకపై ఇలాంటి విషయాలను చర్చాంశముగా చేయరాదు. ఏ భోజనం ఏర్పాటు చేయడం జరుగుతందో దానిని స్వీకరించవలెయును. ఇదే విధముగా ఒకే రకమైన భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది.

కొన్ని సంధర్భములలో కొందరు సేవకులు కొన్ని విషయాలలో చాలా కఠినంగా వ్యవహారిస్తున్నారు. దాని వలన ఇతరులకు భాధ కలుగుతుంది. కావున గమనించవలసిన విషయం ఏమనగా ఏవరైన సహాయం పొందువారున్నచో, వారు సహాయానికి అర్హులైనచో, అట్టి పరిస్థితులలో వారికి నిబంధనలను మినహాయిస్తు వారికి ఏదైన సహాయం చేయదల్చినచో తప్పక చేయవలెను. సేవకులు ఎల్లప్పుడు మృదుత్వం మరియు సౌలభ్యమును పాటించుతు సేవలు చేయవలెను.

ఏమైనప్పటికి మెత్తమునకు ఈ సంవత్సరం సభ ఏర్పాట్లన్నియు చాలా గొప్పగా ఉన్నాయి. సభా నిర్వాహక అధ్యక్షులు మరియు వారి బృందం గడిచిన సంవత్సర ఏర్పాట్లకన్నా ఉన్నతమైన ఏర్పాట్లు చేసినారు. పెద్ద పెద్ద కార్యక్రమములలో చిన్న చిన్న లోపాలు ఉండడం సహజం. వాటిపై దృష్ఠి సారించినచో రాబోవు సభలలో మరికొన్ని విశిష్ఠతలు ఏర్పడును. ఇన్షాఅల్లాహ్. అంచనాలను మించి అధికంగా విచ్చేసిన అతిథులందరికి దుప్పట్లను ఏర్పాటు చేసి, వారి అవసరాలను పూర్తి చేస్తు సేవకులందరు చాలా ఉన్నతమైన సేవలందించిరి. అల్లాహ్ తాలా సేవలకులందరికి ప్రతి ఫలాలను అందించు గాక! ప్రారంభంలో కొన్ని సమస్యలు ఏర్పడినప్పటికి తదుపరి రోజు ఆ సమస్యలన్నిటిని దూరం చేయడం జరిగినది. చాలా చక్కగా సరిచేయడం జరిగినది. గత సంవత్సరము శబ్ధ సమస్యల వంటి లోపాలన్ని అల్లాహ్ అనుగ్రహముతో ఈ సంవత్సరము దూరం చేయడం జరిగినది. ఏది ఏమైనప్పటికి ప్రతి సంవత్సరము నేను కృతజ్ఞతలు తెల్పుచున్నట్లు మీ అందరికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

ఇవియు గాకుండ పర్యటణలో భాగముగా కొన్ని మస్జిద్‌ల ప్రారంభోత్సవం కూడ చేయడం జరిగినది. వాటిని గూర్చి కూడ సంక్షిప్తంగా తెలియపర్చెదను. ఆఖిన్‌లో మస్జిద్ ప్రారంభోత్సవం జరిగినది. అచటి నివాసులైన వారొకరు ఆ వేడుకలో పాల్గొనిరి. వారు తమ అభిప్రాయమును వెల్లడించుచు ఇలా తెలిపిరి. 3 సంవత్సరముల క్రితం యురోపియన్ పార్లమెంట్‌లో ఖలీఫతుల్ మసీహ్ గారి ఉపన్యాసం విన్నాను. ఈ రోజు నేను ఈ వేడుకలో పాల్గొను ముఖ్య ఉద్దేశం ఏమనగా మీ ఖలీఫా గారు కేవలం ప్రముఖుల మధ్యలో లేదా పెద్ద పెద్ద సభలలోనే శాంతిని గూర్చి సూచించెదరా? లేకా ఇలాంటి చిన్న చిన్న వేడుకలలో మరియు సాధారణ మానవుల మధ్యలో కూడ శాంతిని గూర్చి సంభాషించెదరా ? లేదా ? అని తెలుసుకొన దలచితిని. ఆ స్థానికుడు వీరిది రెండు నాలుకల దోరణా ? కాదా ? తెలుసుకొనుటకు వచ్చెను. కాని మరల ఇట్లనిరి. నేను ఈ రోజు కూడ ఖలీఫాగారి ఉపన్యాసం విన్నాను. వారు యూరోపియన్ పార్లమెంటులో చేసిన ప్రసంగమునే ఇచట ప్రసంగించిరి. వారు అందరిని పరస్పరం ప్రేమానురాగాలతో జీవించమని, సహనం పాటించవలెనని, సమానత్వంను, ప్రోత్సాహమును చూపవలెనని, మరియు ఒకరితో మరొకరు సద్భావనతో నడుచుకొన వలెనని నిర్దేశించిరి. ఈ విషయములన్నియు నన్ను ఎంతో ప్రభావితం చేసినవి.

ఇదేవిధంగా పట్టణ ముఖ్యాధికారులు, మరియు ఇతరులు కూడ తమ తమ అభిప్రాయాలను వ్యక్త పరిచిరి.

అచటి హేసిన్ రాష్ట్రంలోని హీనవూ ప్రాంతంలో కూడ మస్జిద్ ప్రారంభోత్సవం జరిగినది. అచటి జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు కూడ వారి వారి అభిప్రాయాలను ఇలా వ్యక్తపరిచిరి. వర్తమాన ఖలీఫా గారి ప్రసంగముతో మేము చాలా ప్రభావితులమైనాము. మరియు ప్రజలందరు అల్లాహ్ సృష్టి అని, పరస్పరం ఒకరి గౌరవ మర్యాదలను మరొకరు కాపాడుకొన వలెనని, మరియు సమస్యలన్నింటిని శాంతియుతంగా పరిష్కరించు కొనవలెయునని వారు ముస్లిమేతర పట్టణాలను ఉద్దేశించి ప్రత్యక్షంగా ప్రసంగించడం జరిగినది. ఈ ప్రసంగమును ఇంటర్నెట్‌లో కూడ పొందుపర్చ వలెయునని అభిప్రాయ పడిరి. అచట వారు స్క్రిప్ట్‌ను వెనువెంటనే అడగసాగిరి. మరల జర్మనీకి చెందిన ఒక స్త్రీ తన అభిప్రాయమును ఇలా వ్యక్త పరిచిరి. ఈ మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొనినందుకు చాలా సంతోషం కలుగుచున్నది. గతంలో కూడ నేను ఫ్లోర్స్ హీయిం పట్టణపు మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నాను. నేటి రోజులలో ఇస్లాం భోధనలపై అనుమానములు వ్యక్తమవుతునప్పుడు మనమందరం కలిసి శాంతి సందేశంను వ్యాపింపజేయవలెయును. నేడు ఈ రోజున ఇచట అహ్మదియ్య మస్జిద్ ప్రారంభోత్సవము మనకు తెల్పునది ఏమనగా మనమందరం ప్రేమతో, ఆప్యాయతతో, సోధరభావంతో కలిసి శాంతియుతంగా జీవనం కొనసాగించ దలచితిమి. మరియు ఇది అహ్మదీయుల ప్రాంతమని ఈ మస్జిద్ కూడ మనకు నిదర్శనమును ఇచ్చుచున్నది.

ఇలా చాలా మంది వారి అభిప్రాయాలను తెలియపర్చిరి.

ఇస్లాం గూర్చి ఏదైన మంచి అభిప్రాయాన్ని ఎంచుకోవడం నాకు కష్టమైన కార్యమయ్యెను. కాని నేడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ గారు ప్రవేశపెట్టిన ఇస్లామును చూసిన తరువాత ఇస్లాం కేవలం శాంతి, సామరస్యతలను పెంపొందించే ధర్మమనియు, మరియు ఈ ఇస్లాం యొక్క చిత్రం పూర్తిగా పవిత్ర ఖుర్ఆన్ భావం ప్రకారం గలదనే విశ్వాసం నాకు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

**EDITOR**
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
**SUB EDITOR:**
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

*Weekly* **BADAR** *Qadian* బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

**POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 10 OCT 2019 Issue No. 41**

**MANAGER**
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**


కలిగినది మరొక మిత్రులు కూడ తన అభిప్రాయమును ఇలానే వ్యక్త పరిచిరి.

మస్జిద్ నిర్మాణం చేపట్టిన ఒక ఇంజనీర్ నా గూర్చి ఇలా తెల్పిరి. ఖలీఫా గారు ఎన్ని విషయాలను తెలిపిరో వాటన్నింటిని నేను అంగీకరిస్తున్నాను. మరల ఇలా తెల్పెను. ఈ వేడుక చర్చి ప్రారంభోత్సవ వేడుక లాగా కేవలం గొప్పతనంను చూపించటం కొరకు జరుగునని భావించితిని. కాని ఈ వేడుక చాలా నిరాడంబరంగా చాలా విశిష్టతతో జరిగినది.

ఎలాక్ట్రానిక్ మీడియా ద్వారా ఈ కార్యక్రమములన్నియు చాలా ఘనంగా ప్రసారం చేయబడినవి. మెత్తమునకు వివిధ పత్రికల ద్వారా 85 వార్తలుగా ప్రచురించ బడినవి. అదే విధముగా 8 రేడియో స్టేషన్ల ద్వారా, 4 టివి చానెల్స్ ద్వారా ఈ కార్యక్రమముల వార్తలు ప్రసారం చేయడమైనది. ఈ రేడియో స్టేషన్ల ద్వారా, టివి చానల్స్ ద్వారా, వివిధ పత్రికల ద్వారా సమారుగా 106 లేదా 107 మిలియన్ల ప్రజలకు సందేశము అందినది. జర్మనీ వార్షిక సభను గూర్చి అనేక పత్రికలలో మొత్తం 36 వార్తలు ప్రచురితమైనాయి. ఆ పత్రికలను చదువేవారు సమారు 32 మిలియన్లుగా పేర్కొనడం జరుగుతుంది. 3 రేడియా స్టేషన్‌ల నుండి కూడ వార్షిక సభలను గూర్చిన కార్యక్రమాలను ప్రసారం చేయడం జరిగినది. వారి రేడియో స్టేషన్ చాలా ప్రసిద్ధి చెందినది. అదే విధముగా 4 టి.వి చానల్స్ కూడ జల్సా కార్యక్రమాలను ప్రసారం చేయడం జరిగినది. అంతేగాకుండ జల్సా చివరి రోజు ఒక మహిళ జర్నలిస్ట్ నా ఇంటర్వ్యూ తీసుకున్నది. దానిని రెండు భాగాలుగా చిత్రీకరించి టి.విలో ప్రసారం చేయుదుమని కూడ తెలిపిరి. ఇది జర్మనీ యొక్క చాలా పెద్ద ఆన్ లైన్ పత్రిక, దీని ప్రచురణ సమారు 7.5 మిలియన్లకు పైగా ఉండును. ఈ విధంగా రెండు వార్తా పత్రికల ద్వారా సుమారు 34 మిలియన్ల ప్రజలకు వార్షిక సభల వార్తలు చేరినాయి.

అదేవిధంగా మస్జిద్ ప్రారంభోత్సవంలో సమారు 50 వరకు పత్రికల వారు పాల్గొన్నారు. ఆపత్రికల పాఠకులు సమారుగా 62 మిలియన్లుగా చెప్పుకోవడం జరుగుచున్నది. రెండు రేడియో స్టేషన్లు నుండి బైతుల్ వాహిద్ హినావు ప్రారంభోత్సవంను గూర్చిన వార్తలు ప్రసారమైనాయు. అదియే కాకుండ జర్మనీ ప్రఖ్యాత ఆర్.టి.ఎల్. టి.వి చానల్స్ కూడ ప్రారంభోత్సవ కార్యక్రమాలను, మరియు ఇంటర్వ్యూ తీసుకొని 2 నిమిషాల 33 సెకండ్లు ప్రసారం చేయడం జరిగినది.

మరల ఆఖిన్ లోని మస్జిద్ గూర్చి అచటి ప్రాంతీయ 3 పత్రికలు వార్తలు ప్రచురించినాయి. సమారు 1 లక్ష 16 వేల సంఖ్యలో పాఠకులు గలరు. మరల ఒక మస్జిద్ శంకుస్థాపనను గూర్చి కూడ అచటి పత్రికలు ప్రచురించాయి. ఆ పత్రికలను చదువు వారి సంఖ్య కూడ 6 మిలియన్లు గలదు.

ఫేస్టాలో కూడ మస్జిద్ ప్రారంభోత్సవం జరిగెను. 4 వార్తలుగా పత్రికలలో ప్రచురించ బడినది. ఆ పత్రికలను చదువు వారి సంఖ్య 26 లక్షలలో గలదు. అచటి ఒక వార పత్రిక వారు 1964 నుండి ప్రతి గురువారం ప్రచురించబడే ఆ వార పత్రిక నా ఇంటర్వ్యూను ప్రచురించినది. ఆ పత్రిక సగటుగా 5 లక్షలు ప్రచురించబడును. దాని చదువరులు 2.5 మిలియన్లుగా చెప్పబడుతుంది. అదే విధముగా ఆ పత్రికను నెట్ ద్వారా చదువేవారి సంఖ్య సమారు 5 మిలియన్లు గలదు. నా ఇంటర్వ్యూను ఒక అహ్మది తీసుకొనెను. అల్లాహ్ అనుగ్రహము వలన అహ్మదీయులు కూడ మీడియాలోకి ప్రవేశించుచున్నారు. నేడు అహ్మదియ్య సందేశమును ఈ విధముగా అందించు చున్నారు. అల్లాహ్ తాలా వారి విజ్ఞానం, వివేకంలో అభివృద్ధిని చేకూర్చును గాక!

వాస్తవానికి జల్సా సాలానా మన వారి కొరకు ఆధ్యాత్మిక మరియు సంస్కరణల పరంగా ప్రగతికి కారణం కాగా ఇతరులకు ఇస్లాం యొక్క స్వచ్ఛమైన భోధనలను అందించుటకు కారణమగుచున్నది, మరియు బైఅత్‌ల పరంపరకు దొహద పడుచున్నదని స్త్రీలు, పురుషులు ఉత్తరముల ద్వారా తెలుపుచున్నారు.

యాజమాన్యం ప్రకారం సభకు పూర్వం బైఅత్ చేయుటకు నిరాకరించిన వారందరు నాతో సమావేశమైన తరువాత మరియు కొన్ని ప్రశ్నలు అడిగి తెలసుకొనిన తరువాత బైఅత్ చేయుటకు సిద్ధమైనారు. కావున అల్లాహ్ మనపై కురిపించిన ఏ ఏ శుభములకు, ఏ ఏ అనుగ్రహములకు మనము అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపగలము. మరియు ఏ ఏ బహుమానములకు కృతజ్ఞతలు తెలుపగలము. అల్లాహ్ అనుగ్రహములను మనము నెరవేర్చు అవకాశమును కూడ అల్లాహ్‌యె జమాఅత్ వారికి అందించు గాక! మరియు నూతన అహ్మదీయులను మనలో మమేకం చేసుకొను భాగ్యమును ప్రసాదించుగాక! మరియు వార్షిక సభల శుభములు కూడ ప్రపంచ నలు వైపులకు వ్యాప్తిచెందును గాక! అల్లాహ్ తాలా ఈ వార్షిక సభలకు విచ్చేసిన వారందికి ఈ శుభముల నుండి సదా ప్రయోజనములు చేకూర్చును గాక! మరియు మనందరిని వాస్తవమైన కృతజ్ఞులుగా తీర్చిదిద్దు గాక! (ఆమీన్)

జుమా నమాజ్ తరువాత నేను గౌ॥ రషీదా బేగం గారు భర్త గౌ॥ ముహమ్మద్ దీన్ బదర్ దర్‌వేష్ ఖాదియాన్ గారి పరోక్ష పార్థివ నమాజ్‌ను చదివించెదను. దివి 1 జూన్ 2015 న 77 సంవత్సరముల వయస్సులో వారు మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నాఇలైహి రాజివూన్, వారి జన్మస్థలం దేవదుర్గ్ కర్ణాటక రాష్ట్రం. వారి వివాహం 313మంది దర్‌వేశ్‌లో ఒకరైన గౌ॥ ముహ్మద్ దీన్ బదర్ దర్‌వేశ్ ఖాదియాన్ గారితో జరిగినది. క్రీ.శే. గారు వారి పిల్లలకు ఎల్లప్పుడు సదాచార, దైవభీతితో జీవనం కొనసాగించ వలెననియు, మరియు ఖిలాఫత్‌తో అనుభంధమును ఏర్పర్చుకొన వలెయునని హితోపదేశం చేసేవారు. సాధారణ జీవనం వలన ఎన్నో కష్టములు ఎదురైనను ధైర్యముతో, సహనంతో మరియు దైవానుగ్రహం కొరకు జీవనం కొనసాగించిరి. వారి వెనుక వారి సంతానంలో 4గురు కుమారులను, 4గురు కుమార్తెలను జ్ఞాపకంగా విడిచి వెళ్ళిరి. వారి ఇరువురు కుమారులు జమాఅత్‌లో సేవలందించుచున్నారు. వారిలో ఒకరు గౌ॥ ముబష్షిర్ అహ్మద్ బదర్ ప్రస్తుతం ఖాదియాన్ మురబ్బిగా, మరియు ఖాదియాన్ వ్యవహారాల శాఖకు ఉపాధ్యక్షులుగా భాధ్యతలను నిర్వహించుచున్నారు. మరోకరు గౌ॥ తాహిర్ అహ్మద్ బదర్ గారు ఆర్థిక వ్యయశాఖలో ఉపాధ్యక్షలుగా సేవలందించుచున్నారు. వారి అల్లుల్లలో ఒకరు గౌ॥ మునీర్ అహ్మద్ హాపిజాభాది గారు తహ్‌రీకే జదీద్ యొక్క ఉన్నతమైన హెూదాలో సేవలను అందించుచున్నారు. మరొకరు గౌ॥ శంషోద్దిన్ గారు ముఅల్లిమ్‌గా సేవలు అందించుచున్నారు. క్రీ. శే. వసియ్యత్ వ్యవస్థలో చేరినందున ఖాదియాన్‌లోని బహిష్తి మఖ్బరాలో వారి అంత్యక్రియలు జరిగినవి. అల్లాహ్ తాలా క్రీ. శే. గారికి విమోచనాన్ని కల్పించి వారికి ఉన్నతమైన స్థాయిని కల్పించు గాక! మరియు తన ప్రీతికి అనుగుణంగా వారికి స్వర్గములో చోటును ప్రసాదించు గాక! వారి సంతానానికి సహానమును చేకూర్చుగాక! మరియు వారి సుగుణాలను వారి సంతానం అలవర్చుకొను గాకా! (ఆమీన్)

❖❖❖❖❖❖❖

### ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్

సయ్యేద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz